WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల
సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 178 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 20 జూన్ 2025 | వెల : 2-00



# బనకచర్ల చుట్టూ రాజకీయం

- తెలుగు రాష్ట్రాల మధ్య వివాదానికి కేంద్ర బిందువుగా బనకచర్ల ప్రాజెక్టు
- ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు జల భద్రతను ఇచ్చే కవచంగా చంద్రబాబు నాయుడు అభివర్ణిస్తుంటే,
- తెలంగాణకు ఈ ప్రాజెక్టు శాపమని తెలంగాణ సీఎం రేవంత్
- ఇది కరవు ప్రాంతాలను సస్యశ్యామలం చేయడంతోపాటు ఏపీకి తాగునీటి కొరత తీర్చేందుకు ఉద్దేశించి ఈ ప్రాజెక్టుకు రూపకల్పన

**స్వర్ణసాగరం తిరుపతి**

బనకచర్ల ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు జల భద్రతను ఇచ్చే కవచంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివర్ణిస్తుంటే, తెలంగాణకు ఈ ప్రాజెక్టు శాపమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు. గోదావరి నదిలో వృథాగా కలుస్తున్న 3 వేల టీఎంసీల వరద కలుస్తోందని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఈ మూడు వేల టీఎంసీలలో 200 టీఎంసీల వరద నీటిని కరవు పీడిత ప్రాంతం రాయలసీమతోపాటు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు తరలించడం ప్రాజెక్టు లక్ష్యం. ఇది కరవు ప్రాంతాలను సస్యశ్యామలం చేయడంతోపాటు ఏపీకి తాగునీటి కొరత తీర్చేందుకు ఉద్దేశించి ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. దాదాపు 80 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుంది. వ్యవసాయ పరంగా చూస్తే సుమారు 7.5 లక్షల నుండి 12 లక్షల ఎకరాల వరకు కొత్తగా సాగు నీరు అందించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఇది రాయలసీమకు వరప్రదాయినిగా చెప్పవచ్చు. వ్యవసాయ ఉత్పత్తులు ఈ ప్రాంతంలో గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని ఏపీ ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. దీంతో పాటు ఇప్పటికే ఉన్న 22.59 లక్షల ఎకరాల ఆయకట్టును సాగునీటిని స్థిరీకరించవచ్చు. కృష్ణా డెల్టాలో 13.08 లక్షల ఎకరాలకు, నాగార్జునసాగర్ కుడి కాలువ కింద 8 లక్షల ఎకరాలకు సాగునీటి స్థిరీకరణకు ఈ బనకచర్ల ప్రాజెక్టు ఉపయోగపడుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీ పారిశ్రామిక అవసరాల కోసం 20 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. ఇది పారిశ్రామిక అవసరాలను తీర్చే ప్రాజెక్టు కూడా. కొత్త పరిశ్రమలు స్థాపించేందుకు ఇది దోహదం చేస్తుంది. సెంట్రల్ వాటర్ కమిషన్‌కు బనకచర్ల ప్రాజెక్టుపై "ప్రీ–ఫీజిబిలిటీ రిపోర్ట్ " ను ఏపీ ప్రభుత్వం 2025, మే 22న సమర్పించింది. దీనిపై కేంద్ర జల సంఘం దృష్టి సారించింది. దీనిపై డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ ను సమర్పించడానికి ఏపీ నీటిపారుదల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. పర్యావరణ అనుమతులు ఈ ప్రాజెక్టుకు కీలకమైనవి. ఈ క్రమంలో కేంద్ర పర్యావరణ నిపుణుల అంచనా కమిటీ జూన్ 17, 2025న సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో - మిగతా3లో



## 15 రోజుల్లోగా ఓటర్ ఐడీ కార్డుల డెలివరీ

- కార్డు(ఎపిక్)ను ఓటర్లకు చేరవేసే విషయంలో ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- ప్రస్తుతం ఈ కార్డుల డెలివరీకి నెల రోజులకుపైగా సమయం
- నూతన ప్రామాణిక నియమావళిని ఎన్నికల సంఘం రూపొందించింది.



## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి

- కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు
- మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు
- మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం.




## అమెరికా వీసా ఓ 'ప్రివిలేజీ' మాత్రమే.. 'హక్కు' కాదు

- ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే ఆ వీసాను రద్దు చేసే అవకాశం
- భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.
- స్టూడెంట్ లేదా పర్యటక వీసాపై వెళ్లేవారు మాదకద్రవ్యాలు తీసుకోవడం లేదా అమెరికా చట్టాలను ఉల్లంఘిస్తే భవిష్యత్తులో అమెరికా వీసాకు అనర్హులవుతారు

## సినిమాల్లోలాగా బయటా చంపేస్తారా

- రప్పా రప్పా నరుకుతా..
- అనడం సినిమా డైలాగ్ అట!
- అందులో తప్పేముందని జగన్ అంటున్నారు..
- ఇలాంటి మానసిక స్థితి ఉన్న వారితోనే ముప్పు
- వీరి నుంచి రాష్ట్రాన్ని ప్రజలే కాపాడుకోవాలి
- రౌడీయిజం, హింసను ప్రేరేపించేలా జగన్ యాత్రలు
- కొట్టండి.. నరకండి.. చంపండి.. వార్ డిక్లేర్..
- వంటి నినాదాలను సమాజం అంగీకరించదు
- బెట్టింగ్ ప్రాణానికి ఉన్న విలువ..
- వైసీపీ చేతుల్లో చనిపోయినవారికి లేదా?
- జగన్ తీరుపై సీఎం చంద్రబాబు ఫైర్





## ఏడాదిలో సాధించిన విజయాలు..

- డిప్యూటీ సీఎం పవన్ ప్రగతి నివేదిక
- ఏడాది క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలిచి, రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన వారికి కృతజ్ఞతలు
- 2019 నుంచి 2024 వరకు రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయింది
- రాష్ట్రాన్ని రక్షించేందుకు, ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరించేందుకు ప్రధాని మోదీ, సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన నాయకుడు, సీఎం చంద్రబాబు సారథ్యంలో పోటీ చేశాం



మీ కలం - ప్రజాస్వామ్య బలం
RNI No : APTEL/2020/13906
జాతీయ తెలుగు దినపత్రిక

# ఆగస్టు 15 నుంచి ఫాస్టాగ్ వన్ ఇయర్

**ముంబై :** భారత ప్రభుత్వం ఫాస్టాగ్ ఇయర్ పాస్ అనే కొత్త విధానం తీసుకొచ్చింది. రూ. 3,000పెట్టి ఈ పాస్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. నేషనల్ హైవేలపై ఉన్న రద్దీని తగ్గించేందుకు ఈ విధానం తీసుకొచ్చినట్టు కేంద్రం చెబుతోంది. అంతే కాకుండా ఒకేసారి ఏడాదికి పాస్ తీసుకుంటే వాహనదారుడికి కూడా లాభం ఉంటుందని పేర్కొంటోంది. ఈ కొత్త విధానం 15 ఆగస్టు 2025 నుంచి అమల్లోకి రానుంది. ఫాస్టాగ్ ఇయర్ పాస్ అనేది ప్రైవేట్ వాహనాల కోసం రూపొందించిన విధానం. జాతీయ రహదారులపై ఉన్న టోల్‌గేట్‌ల వద్ద ఉన్న రద్దీ, ఇతర సమస్యలు తగ్గించేందుకు రూపొందించిన ప్రక్రియ. ఒకసారి రూ. 3,000తో రీఛార్జ్ చేస్తే ఒక సంవత్సరం పాటు వాడుకోవచ్చు. లేదా 200 సార్లు ప్రయాణాల చేసేందుకు కూడా వాడుకోవచ్చు. ఏది ముందు అవుతుందో దాన్ని పరిగణలోకి తీసుకుంటారు. ఈ ఇయర్ పాస్ తీసుకోవడంతో రోజు వారి పాస్ చెల్లింపులు పూర్తిగా తగ్గిపపోతాయి. అలాంటి వాహనాల కోసం ప్రత్యేకంగా రూట్ క్లియరెన్స్ ఉంటుంది. ఎలాంటి రద్దీ లేకుండా టోల్ స్టేషన్‌ల వద్ద ట్రాఫిక్‌లో ఇరుక్కోకుండా వెళ్లిపోవచ్చు. రహదారిపై రాకపోకలు సులభతరం అవుతుందనే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చినట్టు రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఈ ప్రక్రియతో జాతీయ రహదారులపై ప్రయాణం మరింత వేగవంతా సులభతరం అవుతుదని అభిప్రాయపడ్డారు. ఫాస్టాగ్ ఇయర్ పాస్ 15 ఆగస్టు 2025 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తుంది. రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా జాతీయ రహదారి అథారిటీ ఆఫ్ ఇండియా , రోడ్డు రవాణా అండ్ రహదారుల శాఖ అధికారిక వెబ్‌సైట్‌ల ద్వారా ఈ వార్షిక పాస్ కొనుగోలు చేయవచ్చు. ఈ పాస్‌ను కొనేందుకు మీకు ఫాస్టాగ్ ఖాతా, వెహికల్ రిజిస్ట్రేషన్ నెంబర్, ఆన్‌లైన్ వెరిఫికేషన్ అవసరం అవుతాయి. కొనుగోలు ప్రక్రియ చాలా సులభంగా ఉంటుంది. యాప్‌లో లేదా వెబ్‌సైట్‌లో ఒకసారి లాగిన్ అయిన తర్వాత వాహనానికి సంబంధించిన వివరాలు ఎంటర్ చేయాల్సి ఉంటుంది. తర్వాత రూ. 3,000 చెల్లించాలి. ఆ తర్వాత మీ ఫాస్టాగ్‌కు ఈ పాస్ అటాచ్ అవుతుంది. ఈ పాస్ ఒక సంవత్సరం మాత్రమే పని చేస్తుంది. లేదా 200 ట్రిప్‌లు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఈ రెండింటిలో ఏది ముందు అయితే దాన్నే పరిగణలోకి తీసుకుంటారు. ఒక ట్రిప్ అంటే ఒక టోల్ గేట్‌ను దాటడాన్ని ట్రిప్ అంటారు. ఉదాహరణకు హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లే మార్గంలో చాలా టోల్ గేట్‌లు ఉంటాయి. అందులో ఒక్కో టోల్‌గేట్ ప్రవేశం నుంచి ఎగ్జిట్ వరకు ఒకే ప్రయాణంగా లెక్కిస్తారు. అంటే ఎన్ని టోల్‌గేట్‌లు దాటితే అన్ని ట్రిప్‌లగా గుర్తిస్తారు. ఇలా 200 ప్రయాణాలు పూర్తైన తర్వాత మళ్లీ రూ. 3,000 చెల్లించి రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పాస్ జాతీయ రహదారుల మీద మాత్రమే పనిచేస్తుంది. రాష్ట్ర రహదారులు లేదా స్థానిక టోల్ గేట్‌ల వద్ద పని చేయదు. అక్కడ కచ్చితం గా టోల్ రుసుములు చెల్లించాలి. ఇది కార్లు, జీపులు, వ్యాన్ లు వంటి వ్యక్తిగత అవసరాల కోసం నిర్దేశించిన వాహనాలకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఈ పాస్ మాల్స్, విమానాశ్ర యాలు, లేదా పార్కింగ్ స్థలాల్లో పనిచేయదు. హైదరాబాద్ అవుటర్ రింగ్‌రోడ్డుపై కూడా టోల్ స్టేషన్‌లు ఉన్నాయి. అక్కడ మాత్రం ఈ ఇయర్ టోల్ పాస్ పని చేయదు. అక్కడ మీరు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేసుకోవాల్సి ఉంటుంది. రోజూ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఎక్కువ ఉపయోగపడుతుంది. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, వైజాగ్, విజయవాడ వంటి పెద్ద నగరాల మధ్య ఎక్కువ సార్లు తిరిగే వాళ్లకు యూజ్ అవుతుంది.

## 15 రోజుల్లోగా ఓటర్ ఐడీ కార్డుల డెలివరీ

**న్యూఢిల్లీ:** ఎలక్టర్ ఫొటో ఐడెంటిటీ కార్డు(ఎపిక్)ను ఓటర్లకు చేరవేసే విషయంలో ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. 15 రోజుల్లోగానే ఈ కార్డులు సంబంధిత ఓటర్లకు చేరేలా చర్యలు తీసుకోనున్నట్లు బుధవారం వెల్లడించింది. ప్రస్తుతం ఈ కార్డుల డెలివరీకి నెల రోజులకుపైగా సమయం పడుతోంది. ఇప్పుడు ఈ సమయం సగానికి తగ్గిపోనుంది. ఇందుకోసం నూతన ప్రామాణిక నియమావళిని ఎన్నికల సంఘం రూపొందించింది. కొత్తగా ఓటర్‌గా పేరు నమోదు చేసుకున్న తర్వాత లేదా ప్రస్తుతం ఉన్న కార్డులో మార్పులు చేర్పులు చేసుకున్న తర్వాత 15 రోజుల్లోగా నూతన ఫొటో గుర్తింపు కార్డు ఓటర్లకు అందనుంది.

ఓటరు గుర్తింపు కార్డు కోసం ఆన్‌లైన్‌లో ఇలా దరఖాస్తు చేసుకోండి.

1. ముందుగా voters.eci.gov.in వైబ్‌సైట్ ఓపెన్ చేయాలి.
2. న్యూ రిజిస్ట్రేషన్ ఫర్ జనరల్ ఎలక్టర్స్‌లో 'ఫిల్ ఫామ్ 6'పై క్లిక్ చేయండి.
3. ఫిల్ ఫామ్ 6పై క్లిక్ చేయగానే లాగిన్ అడుగుతుంది.
4. కొత్త యూజర్లు మొబైల్ నంబర్, ఇమెయిల్ ID, క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాలి.
5. తర్వాత మీ మొబైల్‌కు ఓటీపీ వస్తుంది.
6. మీ పేరు, పాస్‌వర్డ్ ఎంటర్ చేసి OTPని నమోదు చేయండి.
7. ఇప్పుడు ఫిల్ ఫామ్ 6పై క్లిక్ చేస్తే.. లింక్ ఓపెన్ అవుటుంది.
8. ఫామ్ 6లో మీ రాష్ట్రం, జిల్లా, నియోజవర్గం వివరాలు నమోదు చేయాలి.
9. మీ పూర్తి పేరు వివరాలతో పాటు పాస్‌పోర్ట్ ఫొటో అప్‌లోడ్ చేయాలి.
10. ఫోన్, ఆధార్ నంబరు, జెండర్, పెట్టినతేదీ, చిరునామాలతో పాటు సంబంధిత పత్రాలు అప్‌లోడ్ చేయాలి.

ఈ వివరాలు అన్ని నమోదు చేసిన తర్వాత దరఖాస్తును ప్రివ్యూలో చూసుకుసుకోవాలి. అన్ని వివరాలు కరెక్టుగా ఉన్నాయని భావిస్తే సబ్మిట్ చేయాలి. 15 రోజుల్లోగానే ఎలక్టర్ ఫొటో ఐడెంటిటీ కార్డు మీరు పొందుతారు.

# ఐటీ ఉద్యోగుల నెత్తిన మరో పిడుగు?!



మీరు ఐటీ ఉద్యోగులా?. అయితే మీ నెత్తిన మరో గుదిబండ పడబోతోంది!. త్వరలో ఐటీ రంగంలో పనిగంటలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఆ దిశగా సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా బెంగళూరులో తొలి అడుగు పడబోతోంది. ఐటీ సెక్టార్‌లో పని గంటలను పెంచే యోచనలో కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందంటూ దక్కన్ హెరాల్డ్ ఓ కథనాన్ని ప్రముఖంగా ప్రచురించింది. ప్రస్తుతం కర్నాటకలో సెక్షన్7,కర్ణాటక షాప్స్, కమిర్షియల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 1961 ప్రకారం.. 9 పని గంటలు కొనసాగుతున్నాయి. పండగలు, పబ్బాలు వంటి కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కనీసం సంవత్సరంలో ఏదైనా మూడు నెలల్లో ఉద్యోగులతో అదనంగా 10 గంటలు పనిచేయించుకోవచ్చు. ఈ పనిగంటలు 50 గంటలు మించకూడదు. కానీ కర్ణాటక ప్రభుత్వం తాజాగా కొత్త పనిగంటల ప్రతిపాదనలు తెరపైకి తెరపైకి తెచ్చినట్లు దక్కన్ హెరాల్డ్ హైలెట్ చేసింది. ఉద్యోగులు ఇకపై 10 పని గంటలు, అదనంగా 12 గంటలు పనిచేయించుకుంటే ఎలా ఉంటుందా? అనే దిశగా ప్రభుత్వం కార్మికశాఖ, ఐటీ రంగ నిపుణులతో చర్చలు జరుపుతోంది. ఫలితంగా ప్రత్యేక సందర్భాలలో అదనంగా చేసే పనిగంటలు 50 నుంచి ఏకంగా 140 గంటలు చేరుకోనున్నాయి.

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై కార్మిక సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. పనిగంటల్ని పెంచి ఉద్యోగుల హక్కుల కాలరాజేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తున్నాయి. పనిగంటలు పెంచడం వల్ల ఉద్యోగులు తమ హక్కులపై ప్రతికూల ప్రభావంతో పాటు పర్సనల్ లైఫ్, ప్రొఫెషనల్ లైఫ్‌కు విఘాతం కలుగుతోందని అంటున్నారు. కర్ణాటకతో పాటు ఏపీలో కూటమి ప్రభుత్వంపై సైతం పనిగంటల్ని పెంచే ప్రతిపాదనలు తెరపైకి తెచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో వ్యాపారాన్ని సులభతరం చేయడంతో పాటు ఇన్వెస్టర్లను ఆకట్టుకునేలా తొమ్మిది పనిగంటల్ని పది పనిగంటలు చేసే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఉద్యోగులకు, సంస్థలకు లబ్ధి చేకూరేలా కార్మిక చట్టాల్ని మార్చే యోచనలో ఉందని డక్కెన్ హెరాల్డ్ తన కథనంలో ప్రస్తావించింది. అంతేకాదు పనిగంటలు పెంచి పనిచేసే ప్రాంతాల్లో రాత్రి వేళ పనిదినాల్లో మహిళలకు వెసులు బాటు కల్పించడంతో పాటు రవాణ, భద్రత, సెక్యూరిటీ, లైటింగ్ మెరుగుపరుచుకునే దిశగా చర్యలు తీసుకోనుందని వెల్లడిం చింది. పని గంటలను పొడిగించాలనే ప్రభుత్వ ప్రణాళికను కర్ణాటకలోని అనేక కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి. బుధవారం, రాష్ట్ర కార్మిక శాఖ పరిశ్రమ, కార్మిక సంఘాల ప్రతినిధులతో ఒక సమావేశాన్ని నిర్వహించి చట్టానికి సాధ్యమయ్యే సవరణపై చర్చించింది. కర్ణాటక రాష్ట్ర ఐటీ/ఐటీఈఎస్ ఉద్యోగుల సంఘం (కేఐటీయూ) సమావేశంలో పాల్గొని ఈ ఆలోచనను స్పష్టంగా వ్యతిరేకించింది. కేఐటీయూ ఈ ప్రతిపాదనను బానిసత్వంగా అభివర్ణించింది. కార్మికుల ఆరోగ్యం, పని-జీవిత సమతుల్యత, ఉద్యోగ భద్రతకు హాని కలిగిస్తుందని పేర్కొంది. పనిగంటల విషయంలో ప్రభుత్వ ప్రతిపాదనల్ని టెక్నాలజీ రంగ ఉద్యోగులు వ్యతిరేకించాలని, వారికి అండగా నిలవాలని యూనియన్ విజ్ఞప్తి చేసింది. పనిగంటలు పెరిగితే భారీ ఎత్తున ఉద్యోగుల తొలగింపులు.. ఉద్యోగులపై ఒత్తిడి పెరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




# టిడిపి మండల అధ్యక్షుడుగా దువ్వూరు మధుసూదన్ రెడ్డి

### వరుసగా పదో సారి ఏకగ్రీవంగా ఎన్నిక
### ప్రధాన కార్యదర్శిగా దోసకాయ కృష్ణమూర్తి
### 11వసారి ఏకగ్రీవ ఎన్నిక

**స్వర్ణసాగరం వాకాడు**

వాకాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం స్థానిక షాది మంజల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు దువ్వూరు మధుసూదన్ రెడ్డికి మద్దతు తెలిపారు. దీంతో ఎన్నికల పరిశీలకులు శివకోటేశ్వరరెడ్డి ఆయనను అధ్యక్షుడిగా ప్రకటించారు. ఈ ఎంపికతో ఆయన 10వసారి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. 2005లో మొట్టమొదటిసారి వాకాడు మండల టిడిపి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అందు కున్న ఆయన 20 సంవత్సరాలు పార్టీని విడవకుండా నేటికీ మండల అధ్యక్షుడు గానే కొనసాగుతున్నాడు. 2016లో రెండు సంవత్సరాలు పాటు రాజకీయ పరిణామాల నేపథ్యంలో తన పదవిని కోల్పోవాల్సి వచ్చినప్పటికీ పార్టీ మారే ఆలోచన చేయలేదు. 2019లో మళ్లీ తిరిగి తన పదవిని తాను చేజిక్కించుకున్నారు. 2005 నుంచి 18 ఏళ్ల పాటు ఆయన మండల అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, పార్టీ అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి, వాకాడు మండలంలో పార్టీ బలోపేతానికి అలుపెరగని శ్రామికుడు లా పనిచేశారు. ఎన్నో అవమానాలను భరించారు. ఎన్నో పార్టీ కార్యక్రమాలను వ్యయప్రయాసాలకోర్చి విజయ తీరాలకు చేర్చారు. ఆయన పార్టీ అధికారంలో ఉన్నప్పటి కంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే పార్టీ బలోపేతానికి శక్తికి మించి కృషి చేశారు. గూడూరు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో మొదటి స్థానంలో నిలిచి ముఖ్యమంత్రి చంద్రబాబు చేత ప్రశంసలందుకున్నారు. టిడిపిని తన ఇంటిపేరుగా ప్రజల్లో సుస్థిర స్థానాన్ని నెలకొల్పారు. వాకాడు మండలంలో టిడిపి అంటే మధు రెడ్డి అన్న రీతిలో ప్రజల్లో గుర్తింపు సాధించారు. గత కొద్దికాలంగా పార్టీలో ఆయనకు గడ్డు కాలం ఎదురైనప్పటికీ అన్నింటిని అధికమిస్తూ, పార్టీ అంటే ప్రాణంగా గత 37 ఏళ్లుగా అదే పార్టీలో కొనసాగుతున్నారు. టిడిపిలో అంతటి గుర్తింపు సాధించిన దువ్వూరు మధుసూదన్ రెడ్డిని కార్యకర్తలందరూ మరోసారి అధ్యక్షుడిగా ఎంపిక చేయడంతో ఆయన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమిష్టి కృషితో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి విజయం సాధించే దిశగా పనిచేస్తామని ఆయన తెలిపారు.

**ప్రధాన కార్యదర్శిగా దోసకాయల కృష్ణమూర్తి:** వాకాడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శిగా 11 వ సారీ దోసకాయల కృష్ణమూర్తి బాధ్యతలు చేపట్టారు. 2005లో మొదటిసారి బాధ్యతలు చేపట్టిన ఆయన ఈ ఎన్నికతో 22 ఏళ్లుగా అదే పదవిలో కొనసాగుతున్నారు.

### అన్నదమ్ములుగా ఆదర్శ స్నేహితులు:



1983లో కోటలోని అల్లారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి పాఠశాలలో మొదలైన దువ్వూరు మధుసూదన్ రెడ్డి, దోసకాయల కృష్ణ మూర్తిల స్నేహం 43 సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది. వీరిద్దరి మధ్య మొదలైన స్నేహం 2005లో ఒకే పార్టీ వైపు నడిపించింది. అప్పటికే దువ్వూరు మధుసూదన్ రెడ్డి టిడిపిలో కొనసాగుతున్నప్పటికీ, 2005లో టిడిపిలోకి చేరిన దోసకాయల కృష్ణమూర్తి, దువ్వూరు మధుసూదన్ రెడ్డిలు ఒకేసారి టిడిపి కి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టారు. అప్పటివరకు స్నేహితులుగా ఉన్న వీరిద్దరూ, ప్రకృతి ప్రసాదించిన అన్నదమ్ములుగా ఒకరంటే ఒకరు పై నమ్మకంతో టిడిపి పార్టీకి కుటుంబ పెద్దలుగా ఉంటూ పార్టీని నడిపించారు. వీరిద్దరి మధ్య అప్పుడప్పుడు ఏర్పడే చిన్న చిన్న మనస్పర్ధలు సైతం స్నేహపూర్వకంగా స్వీకరించి సర్దుకుపోవడం గమనార్హం. సొంత అన్నదమ్ములే అనేక విషయాలను కారణాలుగా చూపిస్తూ విడిపోతున్న ఈ రోజుల్లో స్నేహం మార్చిన అన్నదమ్ములుగా ప్రజలకు పరిచయమైన వీరిరువురు 43 ఏళ్లుగా ఆదర్శ అన్నదమ్ములుగా రాజకీయాలలో రాణిస్తున్నారు. పార్టీలో ఎంత సీనియారిటీ ఉన్నప్పటికీ ఆనాటి నుంచి ఈనాటి వరకు ఒకే పార్టీ, ఒకే పదవి తప్ప ఎలాంటి ఉన్నత స్థానానికి పోటీ పడలేదు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే ఇద్దరూ ఏకాభిప్రాయంతో నాయకులను కార్యకర్తలను కలుపుకొని పార్టీని విజయతీరాలకు చేరుస్తున్నారు. వీరిరువురి సేవలను పార్టీకి మరింత అందించేలా గురువారం వాకాడు మండల టిడిపి కార్యకర్తలు, నాయకులు వీరిద్దరికీ మరోసారి అవకాశం కల్పించడం విశేషం.







# చంద్రబాబులో భయాందోళన

**స్వర్ణసాగరం అమరావతి**

చంద్రబాబు ఏడాది పాలనపై ప్రజల్లో తీవ్ర అసహనం నెలకొంది. అందుకే ఆయ నకు భయం చుట్టుకొని తమ అసహనాన్ని ప్రదర్శిస్తూ వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ సీఎం, వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై గురువారం తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపుతూ - మిగతా3లో వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయిస్తున్నారని మండిపడ్డారు. గంగమ్మతల్లి జాతరలో వేట తలలు నరికినట్టు రప్పారప్పా నరుకుంతాం.. అని పుష్ప సినిమా డైలాగులు, పుష్పా సీన్లు, తగ్గేదేలే పుష్పా అని మేనరిజరం ప్రదర్శించినా కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో దిగజారిపోయిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులు, పాలనా వైఫల్యాలు, మోసాలు, అబద్ధాల మధ్య పాలన కొనసాగిస్తున్నారు. సంవత్సరం తిరిగే నాటికల్లా ఒక ప్రభుత్వం ఇంత తీవ్రమైన వ్యతిరేకత ప్రజల్లో చోటు చేసుకోవడం అన్నది బహుశా దేశ చరిత్రలోనే తక్కువ, అరుదైన పరిస్థితులేమో. అంత తీవ్రమైన వ్యతిరేకత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం మీద కనిపించిన పరిస్థితులు. ఇలాంటి నేపథ్యంలో చంద్రబాబు నాయుడు తాను చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్, చంద్రబాబు నాయుడు గారి ప్రతి మాటలోనూ అసహనం కనిపిస్తోంది. అందుకే నియంతగా తాను మారి, అణిచివేత అన్న పదానికి నిజంగా ఒక నిర్వచనంగా చంద్రబాబు నాయుడు తయారయ్యారు. సత్తెనపల్లి పల్నాడు ఏరియాలో నా పర్యటన నిజంగా ఒక కర్ఫ్యూ పరిస్థితుల మధ్య జరిగింది. ఆశ్చర్యం కలిగించే విషయం. అసలు ప్రజలను, లేదా మా పార్టీ కార్యకర్తల్ని పరామర్శించడం అన్నది ఒక ప్రతిపక్ష నాయకుడు చేస్తే తప్పా అని అడుగుతున్నా? చంద్రబాబును సూటిగా ఈ ప్రశ్న అడుగుతున్నా. ఎందుకు ఇన్నిన్ని ఆంక్షలు పెట్టాలి? ఎందుకు పోలీసుల్ని ఎక్కడ పడితే అక్కడ పెట్టి ప్రోగ్రామ్ కు ఎవరూ రాకూడదు అని ఆదేశాలు జారీ చేసి, ఎందుకు వచ్చిన వాళ్లందరినీ ఎక్కడికక్కడ కట్టడి చేసే కార్యక్రమం ఎందుకు చేయాల్సి వచ్చింది? ప్రతిపక్ష నాయకుడు ప్రజల్ని కలవడానికి వెళ్లినప్పుడు గానీ, లేదా పార్టీ నాయకుల్ని పరామర్శించడానికి వెళ్లినప్పుడుగానీ ఎందుకు ఇటువంటి ఆంక్షలు విధించాలి అని అడుగుతున్నా. మొన్న పొగాకు రైతులకు సంబంధించి పొదిలి వెళ్తే అక్కడ కూడా నిజంగా ఆశ్చర్యం కలిగించే విషయం.. పొగాకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. అలాంటి నేపథ్యంలో ఇద్దరు ఆత్మహత్యలు జరిగాయి. పర్చూరు, కొండెపిలో. ఇలాంటి పరిస్థితుల మధ్య అక్కడ జరుగుతున్న పరిస్థితుల మధ్య రైతులకు సంఘీభావంగా ప్రతిపక్ష నాయకుడు అక్కడికి వెళ్తే ఆ కార్యక్రమంలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటే.. దాదాపుగా 40 వేల పైచిలుకు ఆ కార్యక్రమంలో పాల్గొంటూ ఆ ప్రోగ్రామ్ జరుగుతున్నప్పుడు... 40 మందే.. ఎంచినా కూడా అంతకన్నా ఎక్కువ మంది కూడా కనపడరు. 40 మందితో నువ్వు.. 40 వేల మందితో జరిగే ప్రోగ్రామ్ మీద రాళ్లు వేయాలని ప్రయత్నం చేస్తావు. ఆశ్చర్యం కలిగించే విషయం అది. ఏం జరుగుతోంది? రైతుల సమస్యలు హైలెట్ కాకూడదా? రైతుల తరఫున ఎవరూ మాట్లాడకూడదా? రైతులకు సంఘీభావంగా ఎవరూ వెళ్లకూడదా? రైతుల సమస్యలనేవి ఎవరూ పట్టించుకోకూడదా? 40 వేల మంది,



ప్రజలు రైతులతో జరిగే కార్యక్రమాన్ని నువ్వు 40 మంది చేత నువ్వు డిస్టర్బ్ చేయాలని ప్రయత్నం చేస్తావ్. ఇంకా రైతులు, ప్రజలు సంయమనం పాటించారు కాబట్టే 40 వేల మంది 40 మంది మీద పడలేదు. ఒకవేళ పడి ఉంటే పరిస్థితులు ఏ మాదిరిగా ఉండేదో నేను చెప్పాల్సిన పని లేదు. ఎవరైనా ఊహించుకోగలరు. 40 మంది చేత గొడవ నువ్వు చేయిస్తావు. ఉల్టా రైతుల మీద నువ్వే కేసులు పెడతావు. నేను అడుగుతున్నా చంద్రబాబును. ఎందుకు ఇంత భయపడుతున్నావు. ఎందుకింత అసహనం.

ప్రజల సమస్యల పట్ల ఎవరైనా కూడా గొంతు విప్పితే చాలు.. చంద్రబాబు నాయుడు నోట్లో నుంచి వచ్చే మాటలు ఏ స్థాయిలో ఉన్నాయంటే.. భూ స్థాపితం చేస్తాడంట. ఆశ్చర్యం కలిగించే మాటలు. 76 ఏళ్ల వయసులో ఉన్న ఆయన.. ఒక ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుని ఉన్న వ్యక్తి ఒక టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిని భూస్థాపితం చేస్తాడంట. ప్రతిపక్ష నాయకుడి పేరు ఎత్తి భూస్థాపితం చేస్తాడంట. ఆ ఎల్లో మీడియాకు సంబంధించిన ఓనర్ అడుగుతాడు.. ఎప్పుడు భూస్థాపితం చేస్తావని, ఈయన అదిగో మొదలు పెట్టేశాను, చేస్తున్నాను, త్వరలో చేసేస్తాను అంటాడు. ఆశ్చర్యం.. 76 ఏళ్ల ముసలాయన ఈయన. ఈ వయసులో రెడ్ బుక్ రాజ్యాంగ పాలన ఏమిటి, ఈ బెదిరింపులేమిటి? వాడ్ని తొక్కుతా, వీడ్ని తొక్కుతా అన్న మాటలేమిటి? నిజంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి జరిగిన పరిస్థితికి గానీ, ఈ లిక్కర్ కేసులో జరుగుతున్న దర్యాప్తు ప్రక్రియ గానీ ఇవన్నీ కూడా చూస్తే సామాన్యుడు ఎవడూ బతకలేడు. ఎవడెన్స్ అనేవి నువ్వు క్రియేట్ చేస్తున్నావు, మాన్యుఫాక్చర్ చేస్తున్నావు. ఈ మాదిరిగా తప్పుడు సంప్రదాయానికి నువ్వు నాంది పలికితే రేప్పొద్దున వ్యవస్థ బతుకుతుందా? నక్సలిజం అనేది ఇట్లాంటి దాంట్లో నుంచే పుడతాది. సామాన్యుడి మీద ఇట్లాంటివి ఎవడైనా ప్రదర్శిస్తేనే నక్సలిజం అనేది పుడుతుంది. కుప్పం నియోజకవర్గంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి కొట్టినా దిక్కులేకుండా పోయింది. సాక్షి కార్యాలయాలపై టీడీపీ నేతలు పక్కా ప్రణాళికతో దాడులు చేశారని ధ్వజమెత్తారు.

**తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌తో నాకేం సంబంధం?: వైఎస్ జగన్**

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ అంశంతో తనకేంటి సంబంధమన్నారు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. తన ఫోన్‌ను దగ్గరి వాళ్లు ట్యాపింగ్ చేశారని షర్మిల చేసిన వ్యాఖ్యలపై.. మీడియా అడిగిన ప్రశ్నకు వైఎస్ జగన్ స్పందించారు. పక్క? రాష్ట్రంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌తో తనకు సంబంధమేంటన్నారు వైఎస్ జగన్. 'ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు?, కేసీఆర్ ప్రభుత్వం.. షర్మిలమ్మ ఫోన్ ట్యాప్ చేసిందా?, అప్పట్లో ఆమె తెలంగాణ రాష్ట్రంలో పార్టీ పెట్టింది కాబట్టి చేశారేమో.. చేశారో, లేదో నాకేం తెలుస్తుంది. ఆ ఫోన్ ట్యాపింగ్‌కు నాకు ఏం సంబంధం?' అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. గురువారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడారు. రాష్ట్రంలో దిగజారిన లాండ్ ఆర్డర్, పాలన వైఫల్యాలు, మోసాల మధ్య చంద్రబాబు పాలన కొనసాగుతోందని మండిపడ్డారు. దీనిలో భాగంగా మీడియా అడిగిన ప్రశ్నకుల సమాధానమిచ్చారు వైఎస్ జగన్.

**నేను పరామర్శకు వెళ్లడం తప్పా?**

పల్నాడు జిల్లాలో నిన్నటి నా పర్యటన. మా పార్టీకి చెందని ఉప సర్పంచ్ వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుంటే, నేను పరామర్శకు వెళ్లాను. దానిపై నాగమల్లేశ్వరరావు కోర్టు నుంచి ఆదేశాలు తెచ్చినా, కేసు నమోదు చేయలేదు. నేను వారిని పరామర్శించడం కోసం వెళ్లడం తప్పా? వారు మా పార్టీ నాయకులు. నేను అక్కడికి పోకుండా కర్ఫ్యూ పరిస్థితి తీసుకురావడం తప్పు కాదా? నేను వెళ్లిన ఇంటి యజమానిపై కేసు పెట్టడం తప్పు కాదా? ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం. ఇంతకన్నా ఘోరం మరొకటి ఉండదు.

ఎవరు ఆ సమస్య సృష్టిస్తున్నారు?

నా పర్యటనలో శాంతి భద్రతల సమస్య ఎవరు సృష్టిస్తున్నారు. రైతుల దగ్గరకు పోయాను. పరామర్శించాను. అందులో తప్పేమిటి?

నన్ను అడ్డుకోవాలని చూడడం ఎందుకు? ఎందరు రావాలో చెప్పడానికి నువ్వు ఎవరు? నన్ను చూడడానికి ప్రజలు రాకుండా అడ్డుకోవడం ఎందుకు? వారికి భోజనం పెడుతున్నావా?

నా అభిమానులు. నా పార్టీ కార్యకర్తలు వస్తే, నీకేం బాధ? నేను సమస్యలపై పోరాటం మొదలు పెట్టేవరకు ఆయన స్పందించడం లేదు. రైతుల దగ్గరకు నేను వెళ్తేనే కదా, ఆయన స్పందించలేదు. నేను రైతులను పరామర్శిస్తే, మీకేం బాధ?

అసలు నీవు సమస్యలు పరిష్కరిస్తే, నేను వెళ్లాల్సిన అవసరం ఏముంది?

ఆ అబ్బాయి టీడీపీ సభ్యుడు

నిన్నటి పోస్టర్ల ప్రస్తావన. అది పుష్ప సినిమా డైలాగ్. అది పెట్టినా తప్పేనా? ఆ ఫ్లెక్సీ పెట్టిన యువకుడు టీడీపీ సభ్యుడు. ఆయనకు సభ్యత్వం కూడా ఉంది. అంటే, టీడీపీకి చెందిన వ్యక్తి, యువకుడికి కూడా చంద్రబాబుపై కోపం వచ్చింది. అందుకే రప్పా రప్పా కోస్తాను అన్నాడు. ఏ పథకాలు లేవు. అంతా మోసం. అందుకే టీడీపీ వారిపై ఆక్రోషం చూపుతూ ఫోటోలు, ఫ్లెక్సీల ప్రదర్శన. టీడీపీ కార్యకర్త, సభ్యుడు.. మన కార్యక్రమంలో పాల్గొని, టీడీపీ వారినే రప్పా, రప్పా నరుకుతా అన్నాడు' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## ఏడాదిలో సాధించిన విజయాలు..



**అమరావతి:** ఏడాది పాలన, అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రగతి నివేదిక పేరుతో లేఖ విడుదల చేశారు. ఏడాది క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలిచి, రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి దూరమై శాంతిభద్రతలు క్షీణించి, యువత భవిష్యత్తుపై నీలి మేఘాలు కమ్ముకొని, మహిళలకు రక్షణ కరువై.. రాజధాని నిర్మాణం ఆగిపోయిన సమయంలో ప్రజలు కూటమికి అధికారం కట్టబెట్టారన్నారు. రాష్ట్రాన్ని రక్షించేందుకు, ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరించేందుకు ప్రధాని మోదీ, సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన నాయకుడు, సీఎం చంద్రబాబు సారథ్యంలో పోటీ చేశామని, అందరి సమష్టి సహకారంతో ఎన్డీయే కూటమి 164 అసెంబ్లీ సీట్లు గెలిచి 94శాతం స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. ఇంతటి గెలుపును అందించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని వివరించారు. గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని.. ఏడాది కాలంలోనే చేసి చూపిస్తూ, ప్రజలతో పాటు, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపడానికి కృషి చేశామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుండటంతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తోందని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయాల్లో, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని పరితపించే వ్యక్తిగా.. ఏడాది కాలంలో తన శాఖల ద్వారా చేసిన అభివృద్ధిని, సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచుతున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర నివేదికను ప్రజలందరూ నిశితంగా పరిశీలించి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించాలని కోరారు. రాబోయే నాలుగేళ్లలో ఇంతకు రెట్టింపు అభివృద్ధి చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని, దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తున్న ఉన్నతాధికారులు, ఉద్యోగులను అభినందించారు.

## దొంగలు ఎక్కడైనా దొంగతనం చేశామని ఒప్పుకొంటారా?



**శ్రీకాకుళం:** వైవీ సుబ్బారెడ్డి వద్ద ట్యాప్ అయిన తన ఆడియో ఉందని, ఇది నిజమో కాదో.. వైవీ సుబ్బారెడ్డి అతని కుటుంబసభ్యుల మీద ప్రమాణం చేసి నిజం చెప్పాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వైవీ చేతికి ఆ ఆడియో ఎలా వచ్చిందో విచారణకు పిలిచి ప్రశ్నించాలని, ట్యాపింగ్‌లో నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఆమె శ్రీకాకుళంలో మీడియాతో మాట్లాడారు. "కేసీఆర్, జగన్ ఆనాడు నీచ రాజకీయాలు చేశారు. అందులో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ చేశారు. నేను ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదని నాపై నిఘా పెట్టారు. నేను ఎవరిని కలుస్తున్నానో గ్రహించి నాకు మద్దతు ఇవ్వకుండా పెద్ద పెద్ద నాయకులను ఆపేశారు. ఇదంతా ఫోన్ ట్యాపింగ్ చేసి జరిపిన కుట్రనే. సుబ్బారెడ్డి చేతిలో నా ఆడియో ఉంది. స్వయంగా నేనే విన్నా. ఆస్తుల విషయంలో కుట్రలు పన్ని సుబ్బారెడ్డితో జగన్ అబద్ధాలు చెప్పించారు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారాయి కాబట్టి ఫోన్ ట్యాపింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో విచారణ జరుగుతోంది. చంద్రబాబుకి అనుకూలంగా మాట్లాల్సిన అవసరం నాకు లేదు. జగన్ తీరు అలీబాబా 40 దొంగల మాదిరిగా ఉంది. ఇంత చేసిన జగన్‌కు ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదు అంటే ఎలా? దొంగలు ఎక్కడైనా దొంగతనం చేశామని ఒప్పుకొంటారా? ఫోన్ ట్యాపింగ్ కేసులో సుబ్బారెడ్డిని కూడా పిలిచి విచారణ జరపాలి. ఫోన్ ట్యాపింగ్ నా వ్యక్తిగత స్వేచ్ఛను ఉల్లంఘించడమే అవుతుంది. నా ఫోన్ మాత్రమే అని భావించాను.. వందల మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఇప్పుడే తెలుస్తుంది. అందరికీ న్యాయం జరగాలి"అని షర్మిల అన్నారు.

# సినిమాల్లోలాగా బయటా చంపేస్తారా

**-మొదటిపేజీ తరువాయి**

జగన్‌లాంటి మానసిక స్థితి ఉన్న వ్యక్తులతోనే ముప్పు అని, వారి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన గురువారమిక్కడ విలేకరులతో మాట్లాడుతూ జగన్ తీరుపై మండిపడ్డారు. రౌడీయిజం, హింసను ప్రేరేపించేలా జగన్ పరామర్శ యాత్రలు ఉన్నాయన్నారు. ప్రపంచం గర్వించేలా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా డేను పక్కదారి పట్టించేలా రాష్ట్రంలో అలజడుల సృష్టికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. "జగన్ పరామర్శల పేరుతో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నారు. ఇష్టానుసారంగా భయోత్పాతం సృష్టిస్తామంటే కుదరదు. అలాంటి వారి పట్ల చట్టం తన పని తాను చేసుకుపోతుంది. ఒకప్పుడు నేరగాళ్లను కలవాలంటే రాజకీయ నాయకులు భయపడేవాళ్లు. ఇప్పుడు వారితోనే కలిసి రాజకీయం చేస్తున్నారు. చంపేయండి.. పొడిచేయండి.. నరికేయండి.. రప్పా రప్పా నరికేస్తాం.. వార్ డిక్లేర్డ్.. అంటూ ప్లకార్డులు ప్రదర్శించడం.. వంటి పోకడలు ఎప్పుడైనా చూశామా? దేశంలోని ఏ రాజకీయ నాయకుడికీ, రాజకీయ పార్టీకీ ఈ తరహా పోకడలు లేవు. సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరం." అని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**బెట్టింగ్‌లు చేసేవాళ్లకు విగ్రహాలా?**

"గంజాయి బ్యాచ్.. బెట్టింగ్ బ్యాచ్.. రౌడీయిజం చేసేవారికి విగ్రహాలు పెట్టడం అనేది కొత్త సంస్కృతి. వైసీపీ వాళ్లు ఇలాంటి విధానాలు తీసుకొస్తున్నారు. రౌడీయిజం చేసేవారు హీరోలు.. శాంతిభద్రతలను పరిరక్షించేవారు హీరోలు కాదనే సంస్కృతి తీసుకొస్తున్నారు. ఇది సమాజానికి చాలా ప్రమాదకరం. వైసీపీ హయాం లో గంజాయి బ్యాచ్‌లను పెంచి పోషించారు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి ఉత్పత్తిపై ఉక్కుపాదం మోపాం. ఎవరైనా సాగు చేస్తుంటే మక్కెలిరగగొడుతున్నాం. ఈగల్ టీంలను పెట్టి గంజాయి బ్యాచ్‌లను లేకుండా చేస్తున్నాం. వెధవ పనులు చేయబట్టే ప్రజలు 11 సీట్లు కట్టబెట్టి జగన్‌కు బుద్ధి చెప్పారు."

**చట్టమంటే లెక్కలేనితనమా?**

"వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో మమ్మల్ని పోలీసులు అడ్డుకుంటే ఇలాగే వ్యవహరించామా? జగన్ సత్తెనపల్లి పర్యటన సందర్భంగా... ఇరుకు సందుల్లో ఎక్కువ మంది వెళ్లలేరని, వంద మందికి పోలీసులు అనుమతి ఇచ్చారు. దానిని భేఖాతరు చేసి దౌర్జన్యపూరితంగా వెళ్లి అక్కడ మీటింగ్‌లు పెట్టడమే కాకుండా తొక్కిసలాటకు కారణమయ్యారు. పైగా చట్టమంటే లెక్కలేనితనంగా పోలీసులను తిట్టారు. ఇలాంటివి ఎక్కడైనా జరుగుతాయా? రాజకీయ నాయకుడు అంటే ఓ హుందాతనం ఉండాలి. అది లేకుండా ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే ప్రజలు హర్షించరు. పరామర్శలకు వెళుతుంటే మేమేమీ అడ్డుకోవడం లేదు.. వారు ఇష్టమొచ్చినట్లు చేసి, గొడవలు సృష్టించి తిరిగి ప్రభుత్వాన్నే తప్పుబడుతున్నారు. పద్ధతి లేకుండా చట్టాన్ని ఉల్లంఘించేవారిని ఏమనాలి? పరామర్శ యాత్రల్లో వారుచేసే అరాచకాన్ని అడ్డుకుంటే.. మమ్మల్ని చూసి భయపడుతున్నారు అని అంటున్నారు. నాలుగేళ్ల తర్వాత కదా ఆయనను చూసి భయపడాల్సింది."



ముందు ఇంకా భయంకరంగా వ్యవహరిస్తారు

"జగన్ లాంటివారు రోడ్డుమీదకు వస్తే మున్ముందు ఇంకా భయంకరమైన పరిస్థితులు వస్తాయి. అధికారం కోసం ఇంకా భయంకరంగా వ్యవహరిస్తారు. పొదిలిలో 40 వేల మందితో పొగాకు రైతుల పరామర్శకు ఎలావెళతారు?. అంతమందిని ఎందుకు సమీకరించారు? లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించాలనే కదా? అంతమందితో మార్కెట్‌యార్డుకు వెళ్లి పొగాకు తొక్కేస్తే ఏమవుతుంది? ప్రజలకూ వాస్తవాలు తెలియాలనే ఇంతలా మాట్లాడాల్సి వస్తోంది. మన ఇంట్లో పెళ్లి చేయాలనుకుంటే ఎన్నిసార్లు విచారిస్తాం. ఒక నాయకుడిని ఎన్నుకునే సమయంలో కాస్తయినా ఆలోచించమా? గత ప్రభుత్వంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. రాజకీయాల్లో ఉన్నాం.. వదిలేయాలంటే అది కరెక్టేనా?. ఈ ఆలోచనాధోరణి మారాలి. లేకుంటే రాష్ట్రానికి రక్షణ లేకుండా పోతుంది. మీరు (వైసీపీ నేతలను ఉద్దేశించి) మారండి. మారితే సమాజం ఆమోదిస్తుంది. తప్పుడు పనులు చేసి సమాజాన్ని అతలాకుతలం చేస్తానంటే కుదరదు. ఉద్దేశపూర్వకంగా ఎవరిపైనా చర్యలు తీసుకోవడం మా విధానం కాదు.. చట్టపరంగానే ఎవరిపైనైనా చర్యలు ఉంటాయి" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**కుప్పంలో జరిగినదానికి సిగ్గుపడుతున్నా: చంద్రబాబు**

కుప్పంలో అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టి హింసించిన ఘటనపై సీఎం చంద్రబాబు మరోసారి ఆవేదన వ్యక్తంచేశారు. "నా సొంత నియోజకవర్గంలో జరిగిన దానికి సిగ్గుపడుతున్నా. డబ్బులు ఇవ్వకపోతే చెట్టుకు కట్టేసి కొడతారా? వైసీపీ నేతలను చూసి అలాంటి వారు స్ఫూర్తి పొందుతున్నారు.. కుప్పంలో గతంలో ఎప్పుడూ ఇలాంటివి జరగలేదు.. వైసీపీ వారు రాజకీయంగా.. సామాజికంగా సమస్యగా తయారవుతున్నారు. ఏం చేసినా చెల్లుతుందని భావిస్తున్నారు. ప్రజలు ఇలాంటివాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి. లేకుంటే సమాజానికే నష్టం. ఎవరికీ రక్షణ ఉండదు." అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

సినిమాల్లోలాగా బయటా

"సత్తెనపల్లి నియోజకవర్గంలో అసలు జరిగిందేంటి? జగన్ అధికారంలో ఉన్నప్పుడే చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని ఏడాది తర్వాత పరామర్శిస్తానంటూ బయలుదేరడమేంమిటి? పరామర్శకు వెళ్లే సమయం లో వైసీపీ వారి వాహనాలు కిందపడి ఒకరు.. తొక్కిసలాటలో మరొకరు చనిపోతే, వారిని పట్టించుకోరు. పరామర్శించరు. బెట్టింగ్ ప్రాణానికున్న విలువ, మీ చేతిలో చనిపోయినవారి ప్రాణాలకు లేదా..?"

"ఊళ్లో దొంగలు ఉంటే ఆ ఊరి అబ్బాయికికానీ, అమ్మాయికికానీ మన పిల్లలను ఇచ్చి పెళ్లి చేస్తామా? రాష్ట్రం పరిస్థితి కూడా అంతే. గత ఐదేళ్లూ రాష్ట్రాన్ని దొంగల రాజ్యంగా చేశారు. పారిశ్రామికవేత్తలు ఇటువైపు చూడటం మానేశారు. గత ప్రభుత్వ ముద్ర పోగొట్టేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నాం. ఏడాది లో 5 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చాం. గత ప్రభుత్వంలో అరాచకాలకు బాధ్యులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుని తీరుతాం. ప్రజలు నిలదీస్తే సమాధానం ఇస్తాం. అన్యాయం జరిగితే సరిచేస్తాం. వైసీపీ వారు నిలదీస్తే తాట తీస్తాం." - చంద్రబాబు

## బనకచర్ల చుట్టూ రాజకీయం

**-మొదటిపేజీ తరువాయి**



బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం – పర్యావరణ ప్రభావంపై ప్రాథమికంగా చర్చించింది. ఈ ప్రాజెక్టుకు మంజూరు చేయాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది. ఈ అనుమతుల కోసం ఏపీ ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టుకు నిధుల సమీకరణ కోసం జలహారతి కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు అనేది గోదావరి-కృష్ణా-పెన్న నదులను అనుసంధానం చేసే ప్రణాళిక. గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం ముఖ్య లక్ష్యం. మూడు దశలుగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. పోలవరం నుండి కృష్ణా నది వరకు తొలి దశగా, కృష్ణా నది నుంచి బొల్లపల్లి రిజర్వాయర్ వరకు రెండో దశగా, బొల్లపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకు మూడో దశగా నిర్మాణాన్ని చేపట్టేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇలా గోదావరి వరద జలాలను గోదావరి బేసిన్ నుంచి పెన్నా బేసిన్‌కు తరలించి రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వినియోగించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.బనకచర్ల కరువు పీడిత రాయలసీమకు పునరుజ్జీవం కల్పించే ప్రాజెక్టు. 2027 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీలో జలవనరులు మరింత పెరుగుతాయి. తద్వారా కలిగే నీటి సమృద్ధి వల్ల వ్యవసాయ రంగంలో ఏపీ విప్లవాత్మకమైన అభివృద్ధి సాధించే వీలుంటుంది. ఏపీ స్థూల దేశీయోత్పత్తి పెరుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు బలోపేతం అవుతాయి. వలసలు తగ్గి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. వ్యవసాయ రంగానికి మాత్రమే కాకుండా పారిశ్రామిక అవసరాలకు ఈ ప్రాజెక్టు నీటిని వినియోగించనున్నారు. తద్వారా పారిశ్రామిక రంగం అభివృద్ధి దిశగా పయనిస్తుంది. మొత్తం మీద ఏపీ సమగ్రాభివృద్ధికి బనకచర్ల ప్రాజెక్టు కీలకం అని చెప్పాలి

# అర్చక, పురోహిత ధర్మ ప్రచారసభను విజయవంతం చేయండి

– చిత్తూరు బ్రాహ్మణ సంఘం ప్రతినిధుల పిలుపు

చిత్తూరు,స్వర్ణ సాగరం, జూన్ 19

శ్రీ కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో ఈనెల 28, 29 వ తేదీల్లో నిర్వహించనున్న అర్చక, పురోహిత సంక్షేమ, అవగాహన ధర్మ ప్రచారసభను విజయవంతం చేయాలని చిత్తూరు బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఉదయం స్థానిక ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) జిల్లా కార్యాలయంలో చిత్తూరు బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పాణ్యం శ్రీనివాసశర్మ, సతీష్ కృష్ణమూర్తి, ఎంజీ రామభద్ర విలేకరులతో మాట్లాడారు. ఈనెల 28, 29 వ తేదీల్లో రెండు రోజుల పాటు తిరుపతి వినాయకనగర్ కంచి మఠం సమీపంలోని టీటీడీ ఫంక్షన్ హాలులో రాయలసీమ స్థాయి పురోహిత సంక్షేమ, అవగాహన ధర్మ ప్రచారసభ నిర్వహిస్తారన్నారు. ఈ అవగాహన సభకు ముఖ్య అతిథులుగా శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ జగద్గురు విజయేంద్రసరస్వతి స్వామితో పాటు, శ్రీశ్రీశ్రీ సత్యచంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి హాజరవుతారని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్ధారిత అంశాలపై సంబంధిత ముఖ్య అతిథులు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. వాటితో పాటు అర్చక, పురోహితుల సమస్యలు, వృత్తి నైపుణ్యం పెంపు, అర్చక పురోహితుల పిల్లల చదువులకు ఆర్థిక సహాయం, సంక్షేమ నిధి ఏర్పాటు, పురోహితులు – గృహస్థులకు మధ్య తత్సంబంధాలను మెరుగుపరచుకోవడం అనే అంశాలపై సైతం చర్చా కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. అర్చక, పురోహితులే కాకుండా కులాలు, మతాలకు అతీతంగా ప్రజలు సైతం అవగాహన సభకు హాజరు కావచ్చని స్పష్టం చేశారు. సభకు హాజరయ్యే వారికి ఉచిత వసతి, భోజన సౌకర్యాలను ఏర్పాటు చేశామని తెలిపారు.




రాయలసీమ పరిధిలోని చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలకు చెందిన అర్చక, పురోహితులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ధర్మ ప్రచారసభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో చిత్తూరు బ్రాహ్మణ సంఘం నాయకులు విఠల్ దేవ్, జ్ఞానేశ్ శర్మ, విజయరాఘవాచార్య తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కనిగిరి ఇంచార్జి దద్దాల

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 19

మాజీ సీఎం,వైయస్ఆర్ సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లి పార్టీ కార్యాలయంలో గురువారం కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు పై మరియు బలోపేతానికి సంబంధించి పలు విషయాలుచర్చించారు.ఈ సంవత్సరకాలం నుండి పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తూ పార్టీ కార్యకర్తలకు, నాయకులు అండగా నిలబడినందుకు మాజీ సీఎం జగన్ ఇంచార్జి దద్దాల నారాయణ ని అభినందిస్తూ ఇలాగే కష్టపడుతూ కూటమి ప్రభుత్వం తప్పిదాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని చూసించారు.నీకు అన్ని విధాలుగా అండగా నేనున్నానని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇంచార్జి దద్దాల నారాయణ



యాదవ్ కి భరోసా ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ వెంట ప్రకాశం జిల్లా వాలంటీర్ వింగ్ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల



రాజశేఖర్ రెడ్డి,నియోజకవర్గం డాక్టర్స్ విభాగం అధ్యక్షులు ఆవుల కృష్ణారెడ్డి, సీయస్ పురం మండలం వైసీపీ నాయకులు శివారెడ్డి పాల్గొన్నరు.

# ప్రభుత్వ నిబంధనలకి విరుద్ధంగా ప్రైవేట్ పారశాలల్లో పార్య పుస్తకాల అమ్మకం ఎస్ఎఫ్ఐ





తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 19

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు అమ్మడం నేరమని ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వెన్ను వేణు అన్నారు.గురువారం టి.పి.గూడూరు మండలం నరుకూరు లో ఎయిమ్స్ హైస్కూల్ బాలాజీ స్కూల్ మరియు సింహపురి ఇంటర్నేషనల్ పేరుతో పాఠశాల నడుపుతూ అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్మకాలు జరుపుతూ తల్లిదండ్రుల వద్దనుండి దోపిడీ చేస్తున్నారు మరియు అధిక ఫీజులు ఈరోజు ఈ యొక్క పాఠశాల పాల్పడుతుందన్నారు వ్యాపారం చేయొద్దని పాఠశాల వద్ద ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వెన్ను.నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకి వ్యతిరేకంగా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో అధికంగా ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకి వ్యతిరేకంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, మరియు విద్యార్థులకు అవసరమైనటువంటి అన్నిటిని కూడా పాఠశాల యాజమాన్యం అమ్మటం దుర్మార్గమని అన్నారు.విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం దిశగా నడిపిస్తున్న సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్ మరియు ఎయిమ్స్ స్కూల్,బాలాజీ స్కూల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీటిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దేవేంద్ర, మరియు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు యగ్నేష్, దివేశ్,యశ్వంత్,బాబి, సుకుమార్, నాగేంద్ర, వంశీ,లోకేష్, యోషిక్, మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

# సుంధరంగా ముస్తాబు అవుతున్న ఎస్సీ -2 బాలుర వసతి గృహం



కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 19

కనిగిరిలోని స్థానిక గార్లపేట రోడ్డు వద్ద ఉన్న ఎస్సీ –2 బాలుర వసతి గృహంను అధికారులు సుందరంగా తీర్చి దిద్దుతున్నారు.ఈ విద్యా సంవత్సరానికి వసతి గృహంలో ఉండే విద్యార్థులుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హాస్టల్ వార్డెన్ మురళి తెలిపారు.ఈ విద్యా సంవత్సరానికి 150 మంది పై గానే విద్యార్థులు ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసామన్నారు.ఒకటి నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్స్ జరుగుతున్నట్లు తెలియ జేశారు.కనుక ప్రతి ఒక్క విద్యార్థి సాధ్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# టిడిపి బలోపేతానికి సమిష్టి కృషి



సమావేశంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి రావెళ్ళ

ఉదయగిరి స్వర్ణసాగరం జూన్ 19

టిడిపి బలోపేతానికి సమిష్టి కృషి అవసరమనిరాష్ట్ర టిడిపి కార్యదర్శి రావెళ్ల వీరేంద్ర చౌదరి పేర్కొన్నారు. గురువారం ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు మండలంలో నిర్వహించినగ్రామ కమిటీ మరియు మండల కమిటీ ఏర్పాటు చేసిన సమావేశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఈ సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగిందిఈ సమావేశంలో వీరేంద్ర చౌదరి కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడారు.టిడిపి పటిష్టతకు తీసుకోవలసిన సూచనలు జాగ్రత్తలు వివరించారు . శాసనసభ్యులు కాకర్ల సురేష్ నాయకత్వంలో ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు. ఈ సమావేశాలలో స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# వేడుకగా సాయిబాబా కు ప్రత్యేక పూజలు

ఉభయకర్తలుగా కట్టా గౌతమ్ రెడ్డి, సాయి సుప్రియ దంపతులు

300 మంది భక్తులకు అన్నదానం

స్వర్ణ సాగరం ఓజిలి జూన్ 19:





మండల పరిధిలోని మానమాల సాయిబాబా మందిరంలో మందిర నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు సాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడ హారతి సాయినాథుని మేల్కొల్పి కాకడా హారతి తో పూజలను ప్రారంభించారు. ఆలయ నిర్మాణకర్తలు కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజన రెడ్డి గోత్రనామాలపై పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబా కు అభిషేకాలు హారతులు ఇచ్చి వినాయకస్వామి, దత్తాత్రేయ స్వామి, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయినాథుని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మేనకూరు గ్రామానికి చెందిన కట్టా గౌతమ్ రెడ్డి, సాయి సుప్రియ దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించి 300 మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం ధూప్ హారతి తో సాయినాథునికి పూజలు చేశారు. రాత్రి పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సేజ్ హారతి నిర్వహించి భక్తులకు సాయిబాబా దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

# జూలై 7బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతం

దరఖాస్తు కొరకు విజ్ఞప్తి

గూడూరు స్వర్ణ సాగరం జూన్19

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సమాఖ్య గూడూరు శాఖ .వారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆషాఢ ఏకాదశి 06/07/2025 ఆదివారం రోజున ఉదయం 9,00 గంటలకు గూడూరు రెండవ పట్టణంలోని వి ఎస్ ఆర్ స్కూలు ప్రక్కన గల శ్రీ ముంగమూరు సీతమ్మ బ్రాహ్మణ భవనమందు సంఘ అధ్యక్షులు వారు అనిమెళ్ల. శివకుమార్ ఆదేశానుసారం నెల్లూరు వాస్తవ్యులు సుప్రసిద్ధ కవి,విషయపరిజ్ఞాని పండితోపన్యాసకులు విశ్రాంత తెలుగు పండితులు బ్రహ్మశ్రీ ఆలూరి శిరోమణిశర్మ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రత మును చేయుటకు కమిటీ వారు నిర్ణయించారు. కావున గూడూరుపట్టణంలోని బ్రాహ్మణ బంధువులు అందరూ ఈనెల 30వ తారీఖు లోపల తమ పేర్లను రూ.500/– (ఐదువందల రూపాయలు) రుసుముతో నమోదు చేసుకోవలసిన దిగా కోరడమైనది. పూజకు కావలసిన సామాగ్రి మొత్తము కమిటీ వారు సమకూరుస్తారు.మీరు పంచ పాత్రలు, రెండు గ్లాసులు తీసుకొని రావలెను.పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదములు మరియు భోజన సదుపాయము కల్పించబడినది కావున బ్రాహ్మణ బంధువులు ఈ అవకాశమును సద్వినియోగ పరచుకోవలసినదిగా కోరడమైనది.వ్రతమునకు పేర్లు నమోదు కొరకు ఈ క్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించ వలెను.ప

సంఘ అధ్యక్షులు –అనిమెళ్ల శివకుమార్
ఫోన్ నెంబర్.9440450452.
7093671468
ఉపాధ్యక్షులు –
కడివేటి. రామ్మూర్తి .
9885067480.
సెక్రటరీ – సి.హెశ్రీనివాసరావు
8639162403.
ట్రెజరర్ – ఉద్య లలితమ్మ
9959109108.

# “రేషన్ డీలర్లు నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి



సమీక్ష సమావేశంలో తహసిల్దార్ పద్మావతి

మండలం లోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం తహసిల్దార్ ఎం పద్మావతి ఆధ్వర్యంలో ప్రభుత్వ చౌక దుకాణాల డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి మండలంలోని చౌక దుకాణాల డీలర్లు హాజరైనారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రేషన్ డీలర్లకు పలు సూచనలు జాగ్రత్తలు తెలియజేశారు. డీలర్లు ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిత్యవసర సరుకులు క్రమం తప్పకుండా అందజేయాలని సూచించారు. రికార్డులు సక్రమముగా నిర్వహించి స్టాక్ రిజిస్టర్ లో సరుకుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని కోరారు ఇకపై ప్రతినెల డీలర్లకు సమీక్షా సమావేశం ఉంటుందని పూర్తి సమాచారంతో సమావేశానికి రావాలని తహసీల్దార్ పద్మావతి డీలర్లను ఆదేశించారు ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ యశ్వంత్ మండల గ్రామాల చౌక దుకాణాల డీలర్లు హాజరైనారు

# డాక్టరేట్ పొందిన సైదాపురం మండల ఎమ్.ఇ.ఓ సుప్రియ

**నెల్లూరు స్వర్ణసాగరం జూన్ 19**



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన సైదాపురం మండల విద్యాశాఖ అధికారి - 2 గా పని చేయుచున్న వంజారి సుప్రియ కు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి, 03 - 06 - 2025 న డాక్టరేటు ను ప్రదానం చేసింది. ఆమె ఉమెన్ స్టడీస్ విభాగంలో ఇన్ఫ్లుయెన్స్ ఆఫ్ హెూమ్ అండ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ ఆన్ ది వేల్యూస్ ఆఫ్ ఆడోలసెంట్ గర్ల్స్ - ఎ క్రాస్ కల్చరల్ స్టడీ అనే అంశంపై పరిశోధన చేశారు. ప్రొఫెసర్ డి. ఉషారాణి ఆధ్వర్యంలో ఆమె పరిశోధనా పత్రం సమర్పించారు. ఈ మేరకు ఎస్వీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రాజమాణిక్యం తెలిపారు.

# ఘనంగా ఎన్సిసి తొమ్మిదవ వార్షిక శిక్షణ శిబిరం ప్రారంభం -

**నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 19**

10 ఆంధ్ర నేవెల్ యూనిట్ ఎన్సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే ఆధ్వర్యంలో తొమ్మిదవ ఎన్ సి సి నేవల్ వార్షిక శిక్షణా శిబిరం కోట మండలం విద్యానగర్ లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో 2025 జూన్ 20వ తేదీ నుంచి 29 జూన్ 2025 వరకు నిర్వహించబడుతుంది. ఈ శిక్షణ శిబిరానికి క్యాంప్ కమాండెంట్ గా లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే వ్యవహరించనున్నారు. ఈ శిక్షణా శిబిరానికి గుంటూరు ప్రకాశం నెల్లూరు చిత్తూరు కడప కర్నూలు అనంతపురం జిల్లాలకు సంబంధించి వివిధ కళాశాలలు, ఉన్నత పాఠశాలల ఎన్సిసి నేవల్ క్యాడెట్లు 600కు పైచిలుకు క్యాడెట్లు హాజరుకానున్నారు.విద్యార్థులను ఉత్తమ పౌరులుగా భావి భారత వీర సైనికులుగా ఈ శిక్షణలో తీర్చిదిద్దనున్నారు. విద్యార్థులలో దేశభక్తి సేవా భావం సామాజిక దృక్పథం పోరాటపటిమ నాయకత్వ లక్షణాలు సామాజిక సేవ, ఫైరింగ్, ఆయుధ శిక్షణ తదితర ఎన్నో ఉత్తమమైనటువంటి లక్షణాలను పెంపొందించేలా ఈ శిక్షణ శిబిరం ఉంటుందని క్యాంప్ కమాండెంట్ గణేష్ గొదంగవే గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. కాబట్టి ఎన్సిసి క్యాడేట్లు అందరూ ఈ శిక్షణ శిబిరానికి హాజరై దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

# దోమ కాటు వ్యాధుల పై అవగాహన ఏర్పరిచిన డా.ఛత్ర ప్రకాష్ రెడ్డి

**రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 19**





రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఛత్రప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఎలమండ్యం సచివాలయ పరిధిలోని మర్రిగుంట గ్రామంలోగల అంగన్ వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల మరియు కమ్యూనిటీ భవనాలలో స్టాప్ డయేరియా మరియు దోమల వ్యాధులపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేణిగుంట ఆరోగ్యకేంద్ర హెల్త్ సూపర్వైజర్ కామరాజు మాట్లాడుతూ 5 సం లోపు వయస్సు గల పిల్లలలో అతిసార నియంత్రణ కొరకు ఈ నెల 16 వ తేదీ నుండి జూలై 31 వరకు స్టాప్ డయేరియా కార్యక్రమము అమలు చేస్తామని తెలిపారు. రోజుకు 3 కంటే ఎక్కువ సార్లు నీళ్ళ విరేచనాలు అయితే డయేరియాగ భావించి, పిల్లలలో ఇది ప్రమాదకర సూచన కనుక తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డయేరియా 5 సం కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు మరణాలకు దోహదం చేస్తాయి కనుక పిల్లలలో విరేచనాల వల్ల కలిగే దాదాపు అన్ని మరణాలను ముందస్తుగా గుర్తించి, పిల్లలలో నిర్జలీకరణ నివారణకై ఓ ఆర్ ఎస్ (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్)తో పాటు జింక్ మాత్రలు ఇవ్వడం తోబాటు మరియు విరేచనాల సమయంలో పిల్లలు తగినంత పోషకాహారం తీసుకోవడం ద్వారా నివారించవచ్చునని తెలిపారు. 2 నెలల నుండి 6 నెలల వయసు వరకు సగం జింక్ టాబ్లెట్ ఇవ్వాలని 6 నెలల నపైబడి 5 సం ల వయస్సు వరకు ఒక మాత్రను, ఓ ఆర్ ఎస్ తో బాటు ఇవ్వాలని అన్నారు. దోమలు వృద్ధి చెంద కుండా లార్వాగల రుబ్బు రోళ్ళ, డ్రమ్ములు, బిందెలు, వాడుకలోలేని కుండలు, మిక్సీలు, కూలర్లు, పడేసిన ప్లాస్టిక్ కప్పులు, బాటిల్స్, కొబ్బరి చిప్పలు అన్నిటినీ ఖచ్చితంగా నిర్మూలించడం జరగాలని గృహస్థులకు సూచించారు. మరియు ఫ్రైడే డ్రైడేని అందరూ సక్రమంగ పాటించాలని ఇలా చేస్తే ఇంట్లో, పరిసరాలలో పరిశుభ్రత మెరుగై జబ్బులు దూరమౌతాయని, డబ్బులు ఆదా అవుతాయని అందుకే ఫ్రైడే లక్ష్మీ వారమని, శుక్రవారం నాడు ఫ్రైడే డ్రైడే నిర్వహించి, పరిశుభ్రత పాటించే మహిళలందరూ సాక్షాత్తు లక్ష్మీదేవి స్వరూపులేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాఘవేంద్రరావు, ఎఎన్ఎం జయంతి, ఉపాద్యాయులు, అంగన్వాడి గ్రామ సమాఖ్య మహిళలు, ఆశ కార్యకర్త ఉష పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ను ఢీ కొన్న కారు తండ్రి మృతి కుమారునికి గాయాలు

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 19**



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని చెన్నై బెంగళూరు జాతీయ రహదారి కాటప్పగారిపల్లి రోడ్డు వద్ద బుధువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందాగా ఒకరికి తీవ్ర గాయాలు వివరాలు ఇలా వుంది చిత్తూరు రూరల్ మండలం మురకంబట్టు పోస్టు కోడిగుట్టపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ నాయుడు వయస్సు 62 సం ఇతని కుమారుడు యోగేష్ లు ఇరువురు తమ గ్రామము నుండి మామిడికాయలు ట్రాక్టర్ లో తీసుకుకుని బంగారుపాళ్యం మార్కెట్ యార్డు లో మామిడికాయలు విక్రయించి తిరుగు ప్రయాణంలో చెన్నై బెంగళూరు జాతీయ రహదారి కాటప్పగారిపల్లి వద్ద ట్రాక్టర్ల పోతుండగా పలమనేరు వైపు నుండి చిత్తూరుకు పోతున్న మారుతి సుజుకి స్విఫ్ట్ డిజైర్ కారు డ్రైవరు సునీల్ అతివేగంగా ట్రాక్టర్ ను వెనకవైపు ఢీకొనడంతో డ్రైవింగ్ చేస్తున్న చంద్రశేఖర్ నాయుడు క్రిందపడి మృతి చెందగా అతని కుమారుడు యోగేష్ తీవ్ర గాయాలు కాగా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతి చెందిన చంద్రశేఖర్ నాయుడు ను స్థానిక బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రి తరలించి పోస్టుమార్టం అనంతరం తమ బంధువులకు అప్పగించారు బంగారుపాలెం సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బంగారుపాలెం అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు

# 23 నధర్నా జయప్రదం చేయాలి

## సిఐటియు పిలుపు

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 19**

సంక్షేమ పథకాలువెంటనే అమలు చేయాలని, రేషన్ కార్డులు ,విడో పింఛన్లు ఇవ్వాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జూన్ 23 సోమవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయవలసిందిగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఇందుకూరుపేట ప్రాజెక్టు కార్యదర్శి ఎస్.కె మస్తానమ్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్రంలోఅంగన్వాడీలందరూ పేద కుటుంబాలకు చెందిన వారని, పేద గర్భిణీ బాలింతలకు చిన్న పిల్లలకు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్లు మరియు మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని, అంగన్వాడీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగలేదని 12 వేల లోపు ఆదాయం ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు మరియు తల్లికి వందనం అమలు చేస్తామని ప్రభుత్వం నిర్ణయించింది కానీ అంగన్వాడి వర్కర్ కు 11500 హెల్పరు మరియు మినీ వర్కర్ కు 7000 రూపాయలు గౌరవ వేతనం మాత్రమే ఇస్తున్నారని, కానీ అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు అయిందని సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం దుర్మార్గమైన చర్యని అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం కానీ రిటైర్మెంట్ అయిన వారికి పెన్షన్ రావడంలేదని రేషన్ కార్డులకు అప్లై చేసుకుంటే ప్రభుత్వ ఉద్యోగులని తిరస్కరిస్తున్నారని కావున అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు సంక్షేమ పథకాలు అమలు చేయాలని జూన్ 23 సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ టి పి గూడూరు మండలం లోని ప్రతి ఒక్క అంగన్వాడీ వర్కర్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా సిఐటియు మండల కార్యదర్శి రాజా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పేడూరు సెక్టార్ అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు




# సమన్వయంతో పనిచేసే సమస్యలు పరిష్కరించాలి







**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 19**

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి సమస్య పరిష్కరించాలని కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు.కనిగిరి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ దంతులూరి ప్రకాశం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఎంపీపీ దంతులూరు ప్రకాశం మాట్లాడుతూ అధికారులు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. గ్రామాల్లో నీటి ఎద్దడి వీధి లైట్స్ డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగానే పూర్తి అయ్యే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఎంపీడీవో ప్రభాకర్ శర్మ మాట్లాడుతూ అధికారులు ప్రజలకు జవాబు దారీగా పని చేయాలన్నారు.11వ యోగంద్ర కార్యక్రమం గ్రామాలల్లో అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి జయప్రదం చేయాలని అయన తెలిపారు.తహసీల్దార్ రవి శంకర్ మాట్లాడుతూ కనిగిరి మండలంలోని ప్రజలందరు రేషన్ కార్డ్స్ లో ఆడింగ్ తప్పులు సవరణ నూతన రేషన్ కార్డ్స్ దరఖాస్తు చేసుకోవాలని ప్రజాప్రతినిధులకు తెలిపారు. దరఖాస్తు చేసుకోకుండా ఉన్నటువంటి వారు త్వరగా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాలు పొండాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ కస్తూరి రెడ్డి,కనిగిరి సీడీపీఓ సరోజని,ఏ ఈ వాసు అన్ని శాఖల వివిధ అధికారులు ఎంపిటీసీ సర్పంచ్ లు వార్డు మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల సమీక్షలో తూపిలి రాధాకృష్ణారెడ్డి



**కోట స్వర్ణసాగరం జూన్ 19**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల సమీక్షా సమావేశంలో కోట గ్రామానికి చెందిన తూపిలి రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర పార్టీ కార్యదర్శి దావా పెంచలరావు, తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య, గూడూరు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల నరసింహులు, చిల్లకూరు క్లస్టర్ ఇంచార్జి పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డితో పాటుగా సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకుడిగా నియమించబడిన తూపిలి రాధాకృష్ణారెడ్డి సర్వేపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్షకు హాజరయ్యారు.ఈ సందర్భంగా తూపిలి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ కార్యదర్శి దావా పెంచలరావు ఆధ్వర్యంలో సహచర పరిశీలకులతో కలిసి సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాలలో తెలుగుదేశం పార్టీ నాయకుల,కార్యకర్తల,క్లస్టర్ ఇంచార్జిల,బూత్ ఇంచార్జిల, యూనిట్ ఇన్చార్జిల సమావేశం నిర్వహించి మండల పార్టీ అధ్యక్షుని అభ్యర్థిత్వంపై అభిప్రాయ సేకరణ చేస్తామని తెలిపారు.దీంతోపాటు పార్టీ కేంద్ర కార్యాలయ సూచన మేరకు సర్వేపల్లి నియోజకవర్గంలో మండలాల వారీగా ఆయా గ్రామాల కమిటీల నియామకం గురించి, అనుబంధ సంఘాల భర్తీ గురించి, కుటుంబ సాధికారసారదుల ఎంపిక తాజా పరిస్థితి గురించి,జూన్ 23వ తేదీ నుండి "" తొలి అడుగు"" పేరుతో నిర్వహించనున్న కూటమి ప్రభుత్వ పాలనకు సంబంధించిన విస్తృత ప్రచార కార్యక్రమం గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు.మండలాల వారీగా నిర్వహించే పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశాలలో నాయకులు, కార్యకర్తలు,బూత్ ఇంచార్జ్ లు, క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జిల అభిప్రాయాలను సేకరించి అధిష్టానానికి నివేదించడం ద్వారా రాష్ట్ర పార్టీ ద్వారా ఆయా మండలాల పార్టీ అధ్యక్షులను ప్రకటించడం జరుగుతుందని రాధాకృష్ణారెడ్డి తెలిపారు.

# శ్రీసిటీ సీఎఫ్ఓ కు పురస్కారం

**శ్రీసిటీ,జూన్ జూన్ 19, 2025:**



ఈ నెల 18న ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన 8వ వార్షిక బిజినెస్ వరల్డ్ CFO వరల్డ్ ఫైనాన్స్ స్ట్రాటజీ ఎక్సలెన్స్ అవార్డులలో శ్రీసిటీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (CFO) ఆర్.నాగరాజన్ ప్రతిష్టాత్మక 'బెస్ట్ CFO ఇన్ స్మాల్ ఎంటర్‌ప్రైజ్' అవార్డును అందుకున్నారు. ఉత్తమ ఆర్థిక ప్రణాళిక, పనితీరుకు గాను ఆయనకు అవార్డు దక్కింది.

# శివారు ప్రాంతాల అభివృద్దే ముఖ్య ద్యేయం






## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 19**

శివారు ప్రాంతాలు అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరుస్తాయని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.గురువారం కనిగిరి పట్టణంలోని శివ నగర్ కాలనీల్లో మున్సిపల్ అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పర్యటించి ప్రజలతో మమేకమై ప్రజల యొక్క సమస్యలను ప్రత్యక్షంగా క్షేత్ర స్థాయి లో అడిగి తెలుసకున్నారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో విద్య వైద్యం వ్యాపారలకు ప్రజలకు మెరుగైన అవకాశాలు కల్పించుట ద్వారా అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు.రోడ్లు నీటి సరఫరా విద్యుత్తు మురికి నీటి పారుదల వంటి మౌలిక సదుపాయాలు కల్పించి ద్వారా అభివృద్ధి చేయుటము జరుగుతుందని ఆయన కొనియాడారు.మున్సిపల్ అధికారులు ప్రజల యొక్క సమస్యలు తెలుసుకొని త్వరిత గతిన పరిష్కరించే దిశగా పని చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కార్మికులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ

నాయుడుపేట,స్వర్ణ సాగరం జూన్ 19



సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున నియోజకవర్గానికి తొలి మహిళ ఎమ్మెల్యేగా అత్యధికమైన ఓట్లతో గెలిచి అందరినీ ఆశ్చర్యపరిచి తనదైన శైలిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతూ తన తండ్రి శ్రీ నెలవల సుబ్రహ్మణ్యం గారి ఆదర్శ ప్రాయ బాటలో నడుస్తూ మంచి పేరును తెచ్చుకున్నారు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ గారు అని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ కట్ట వెంకటరమణారెడ్డి కొనియాడారు. కట్ట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరూ చేయలేనటువంటి మంచి మంచి కార్యక్రమాలను చేస్తూ వస్తున్నారు ఎమ్మెల్యే విజయ్ శ్రీ అని అనేక సందర్భాల్లో చెబుతూ వచ్చారు.ఇదే క్రమంలో ఎమ్మెల్యే గురించి ఒక విషయం చెప్పుకొచ్చారు. నాయుడుపేట పట్టణంలో ప్రతి సంవత్సరం కన్నుల పండుగగా దర్గా దగ్గర జరుగుతున్నటువంటి ఉరుసు ఉత్సవం నిర్వాహకుల సమన్వయ లోపం వలన ఎనిమిది సంవత్సరాల క్రితం నుండి ఆగిపోయిన తరుణంలో ,ఉరుసు కార్యక్రమమును నిర్వహిస్తున్న ఇరువర్గాల ఉత్సవ కార్యక్రమాన్ని నెలవల విజయశ్రీ మళ్లీ తిరిగి చర్చలు జరిపి వారిని సమన్వయపరిచి తిరిగి మళ్ళీ ఉరుసు కార్యక్రమాన్ని ఈ సంవత్సరం ఎంతో కోలాహలంగా జరిపించారు. నాయుడుపేటలో సంక్రాంతి సమయంలో జరిగే ఏటి పండగను కూడా మూడు రోజులు పాటు ఎంతో కన్నుల పండుగగా ఎమ్మెల్యే జరిపించారని టిడిపి నాయకుడు కట్ట వెంకటరమణారెడ్డి కొనియాడారు. ఇంకా ఆయన ఎమ్మెల్యే గురించి మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ సూళ్లూరుపేట, గుడ్ మార్నింగ్ నాయుడుపేట అనే పేర్ల మీదుగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు గడపగడపకు తిరుగుతూ తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేసి పేద ప్రజల సమస్యలకు పరిష్కారం చూపిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు ఎమ్మెల్యే అని చెప్పడం జరిగింది. సూళ్లూరుపేటలో ప్రజా వేదికను ఏర్పాటుచేసి ప్రజలు తమ సమస్యలను ప్రజావేదిక కార్యక్రమంలో తెలియపరచి సమస్యలకు పరిష్కారం పొందుకోవచ్చునని అన్నిటికీ నేనే ముందుండి సమస్యలను పరిష్కరిస్తారని ఎమ్మెల్యే ఎంతో చాకచక్యంగా సమస్యలకు పరిష్కార మార్గాలు చూపిస్తూ తండ్రి నడిచిన బాటలో నడుస్తూ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కూటమి నాయకులు అందరి సహకారంతో ముందుకు కొనసాగుతున్నారు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అని కట్ట రమణారెడ్డి తెలియజేశారు.

# పల్లం పాఠశాలను సందర్శించిన శ్రీలంక ప్రతినిధులు





ఏర్పేడు-స్వర్ణ సాగరం:-

భారతదేశంలోని విద్యావ్యవస్థను అభ్యసించడానికి శ్రీలంక దేశానికి చెందినటువంటి దాదాపు 45 మంది విద్యావేత్తలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లం పాఠశాలను సందర్శించి పాఠశాలలోని బోధన విధానాన్ని, ఉపాధ్యాయుల పనితీరును, పాఠశాలలో అమలవుతున్న బోధనాపద్ధతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ తెలియజేశారు. పాఠశాలలో ప్రభుత్వ మరియు ప్రైవేటు వ్యక్తులచే సమకూర్చబడిన వసతులను పరిశీలించి సంతోషం వ్యక్తంచేశారు. ఆంగ్ల ఉపాధ్యాయులు వెంకటరత్నం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పనిచేయుచున్న పాఠశాలల్లో విద్యా విధానాన్ని వివరించారు. పాఠశాలలో విద్యార్థులు ప్రతిభను చూసి ప్రశంసించారు. శ్రీలంక ప్రతినిధులు మహేందర్ మరియు ఫెరారీ లు భారతదేశంలో విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉందని ప్రభుత్వ సహకారం బాగుందని, పాఠశాల అభివృద్ధిలో పల్లం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ సమాజం నుండి విరాళాలు సేకరించి పాఠశాను అభివృద్ధి చేయడం బాగుందని ప్రశంశించారు, శ్రీలంక మహిళా ఉపాధ్యాయులందరూ శ్రీలంకకు చెందిన సాంస్కృతిక కార్యక్రమాలను డాన్సులు ద్వారా విద్యార్థులను ఉత్తేజపరిచారు, అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ శ్రీలంక ప్రతినిధులను ఘనంగా సన్మానించారు, శ్రీలంక ప్రతినిధులు కూడా పదోనోపాధ్యాయులకు మెమెంటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, బాబు, సోమశేఖర్, వాణి,విజయ శేఖర్, వెంకటరామయ్య పాల్గొన్నారు

# అనాథ వృద్ధురాలికి ఆపన్న హస్తం అందించిన సర్పంచ్ నగేషం



రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 19

అనాధ వృద్ధురాలని అభయ క్షేత్రంలో చేర్పించి రేణిగుంట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నగేశం మానవత్వం చాటుకున్నారు. రేణిగుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద గత రెండు రోజులగా ఓ అనాధ వృద్ధురాలు ఆహారం లేక పడి ఉండడాన్ని గమనించిన సర్పంచ్ నగేశం ఆమెను ఆప్యాయంగా పలకరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా కు చెందిన కన్న బిడ్డలే కొట్టి తరిమేయడంతో అనాధగా మారినట్లు తెలుసుకున్న సర్పంచ్ చలించి పోయారు. వెంటనే ఆమెకు ఇడ్లీ తినిపించి కొత్త బట్టలు ఇప్పించి ఆటోలో తీసుకెళ్లి అభయ క్షేత్రంలో చేర్పించి మానవత్వం చాటుకున్నారు.

# యోగాంధ్ర ను విజయవంతం చేద్దాం:ఎంపీడీఓ ప్రసాద్

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం జూన్ 19



ప్రతి ఒక్కరూ యోగా ని తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని ఎంపీడీఓ ప్రసాద్ పిలుపునిచ్చారు.జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ,యోగాంధ్ర ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. వైద్యపరంగా, మానసికంగా మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు యోగా కీలక పాత్ర పోషిస్తుందని ఎంపీడీఓ ప్రసాద్ తెలిపారు.విద్యార్థులు,మహిళలు, ద్యోగులు,రైతులు %–% ప్రతి వర్గం వారూ యోగా చేయడం ద్వారా మేలును పొందవచ్చని వివరించారు.సర్వత్రా యోగా పై అవగాహన పెంచేలా కార్యక్రమాలు,శిబిరాలు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. గ్రామీణ స్థాయిలో స్వచ్ఛంద సేవకులు,సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తో పాటు స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు, యోగా గురువులు పాల్గొనున్నారు.”మన ఆరోగ్య భద్రతకు యోగా మార్గదర్శకం అవుతుంది,అందరం కలిసి యోగాంధ్రను విజయవంతం చేద్దాం” అంటూ ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# వెలుతురు చేనులో మామిడి రైతులతో సమావేశం





బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 19

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని రాగిమానుపెంట వెలుతురుచేను పంచాయతీలలోని మామిడి రైతులతో మండల తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ,మామిడి పంటపై రైతులు ఎలాంటి దిగులు చెందాల్సిన అవసరం లేదని, త్వరలో గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదని ఆయా గ్రామస్తులతో విశదీకరంగా చర్చించారు. రైతులు ఎలాంటి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కార్యాలయ సిబ్బందిని కూడా ఫ్యాక్టరీల దగ్గర ర్యాంపుల దగ్గర నియమించినట్లు తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఇప్పటికే గురువారం ఉదయం నలగాంపల్లి దగ్గర గల సన్ గోల్డ్ ఫ్యాక్టరీని జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి మామిడి పంటను తీసుకెళ్లిన రైతుల గురించి ఫ్యాక్టరీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారని ఇటువంటి పరిస్థితుల్లో రైతులకు అన్యాయం జరగకూడదని ఆమె ఫ్యాక్టరీ సిబ్బందితో తెలిపినట్లు తెలియజేశారు. వెలుతురు సేను సర్పంచి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, గతంలో రైతులకు ఇప్పుడు ఇంతటి అన్యాయం జరగలేదని, ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వీఆర్వో హేమచంద్ర, వెలుతురుచేను,రాగిమాను పెంట పంచాయతీల గ్రామ రైతులు పాల్గొన్నారు

# ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ మహిళా నాయకురా లపై ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## డిహెచ్పిఎస్ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్.

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 19




ఆదోని మండలం డానాపురంలో దళిత సర్పంచును అవమానించిన ఎమ్మెల్యే పార్థసారథి, తెలుగుదేశం నాయకురాలు గుడిసె కృష్ణమ్మ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ డిమాండ్ చేశారు. ఆదోని మండలం పరిధిలోని డనాపురం గ్రామంలో 16.06.25న సోమవారం సాయంత్రం కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనకు సంబరాలు జరుపుకుంటూ వీధుల్లో తిరుగుతూ నడి వీధిలో గుడి కట్టమీద జరిగిన సభలో దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్ ను అవమానించడం బాధాకరమన్నారు.ఆ సభ దగ్గర ఎమ్మెల్యే పార్థసారథి సభను ప్రారంభించి మాట్లాడే మధ్యలో గ్రామ సర్పంచ్ ను పిలవడమనేదే ఏమి ఆయన క్రిస్టియనా అనిఅవమానించడం అన్నారు.వేదికపైనే సర్పంచ్ కుల ప్రస్తావన చేస్తూ.ఎస్సీ కాబట్టి వేదికపైకి రాడు అని టిడిపి పార్టీ రాష్ట్ర నాయకురాలు గుడిసె కృష్ణమ్మ రా ఇక్కడ కింద నిలబడు అనిచెప్పడం,దానికి ఎలాంటి రియాక్షన్ లేకుండానే ఎమ్మెల్యే మిన్నకుండటం వివక్షను ప్రోత్సహించడం తప్ప వేరే కాదన్నారు.దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్ వేదిక దగ్గరికి వచ్చినా పైకి పిలవకుండా కిందే నిలబెట్టి మాట్లాడడం అంటరానితనాన్ని అక్షరాల పాటించిన దానికి సంకేతం అన్నారు.సంవత్సర పాలనలో ఏం సాధించారో తెలియదు కానీ,రాజ్యాంగ హక్కులను గౌరవించి,సాటి మనిషిని మనిషిగా చూడటాన్ని నేర్చుకోవాలని హితువుపలికారు.ఆదోని ఎమ్మెల్యే రోజువారీగా గట్టిగా మాట్లాడే వట్టి మాటలను కట్టిపెట్టి,ఆదోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంటరానితనాన్ని అంతమొందించాలన్నారు.

# జె వి వి జిల్లా మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 19



ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలు కనిగిరి నియోజకవర్గం పామూరులో జూన్ 22వ తేదీన ఆదివారం జరగనున్నట్లు జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష అన్నారు.ఈ సందర్భంగా కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.గోడ పత్రికను కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటసుబ్బయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక 37 సంవత్సరాల నుంచి ఆరోగ్య రంగంలో, విద్యారంగంలో సైన్స్ రంగంలో విశేష సేవలు అందించిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి రెడ్డి,డాక్టర్ పెరుగు మురళీకృష్ణ డాక్టర్ ఆయేషా డాక్టర్ కె టి సి పాపారాయుడు,షేక్ గయాజ్ భాష మాట్లాడుతూ పామూరు లో జూన్ 22 మయూరి ఫంక్షన్ హాల్ లో జరగనున్న జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

# ఆధార్ అప్‌డేట్‌తో సచివాలయంలో సందడి.



వరదయ్యపాలెం స్వర్ణ సాగరం జూన్ 19

వరదయ్యపాలెం మేజర్ పంచాయతీ సచివాలయంలో ఆధార్ అప్‌డేట్ కార్యక్రమం జోరుగా సాగుతోంది.ఆధార్ కార్డ్‌లో మార్పులు చేయించుకోవాలన్న ఆవసరతతో పౌరులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు.ప్రతి గురువారం ఉదయం నుంచే సచివాలయం వద్దకు చేరుకుంటున్న ప్రజలు,తమ ఆధార్ డేటా లో ఫోటో,చిరునామా,మొబైల్ నంబర్ తదితర వివరాలు సవరించుకుంటున్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్న ప్రజలు,సచివాలయ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. సిబ్బంది కూడా శ్రద్ధగా పనిచేస్తూ, క్యూలైన్‌లో నిలబడ్డవారికి సౌకర్యాలు కల్పిస్తున్నారు.సచివాలయ వ్యవస్థ ప్రజలకు మరింత చేరువైనదిగా, ఉపయోగపడుతున్నదిగా ఈ కార్యక్రమం చాటి చెబుతోంది.

# వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన వైసీపీ డాక్టర్స్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ ఆవుల క్రిష్ణారెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 19



మాజీ సీఎం,వైయస్ఆర్ సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గం వైసీపీ డాక్టర్స్ విభాగ అధ్యక్షుడు డాక్టర్ ఆవుల కృష్ణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

అనంతరం నియోజక వర్గంలోని వైసీపీ పార్టీ భలోపేతం చేయుటకు అంశాలు గురించి చర్చించ్చారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని కలవుటకు ఈ అవకాశం కల్పించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కు ధన్యవాదములు తెలియ జేశారు.

# ప్రభుత్వ ఆదేశాల మేర రైతులను ఆదుకుంటాం

## మద్దతు ధర అందిస్తాం

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 19



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని మార్కెట్ యార్డ్ నందు గురువారం సాయంత్రం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వ్యాపారస్థులతో సమావేశం నిర్వహించారూ.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులను ఆదుకుంటామని, మద్దతు ధర కల్పిస్తామని,టోకెన్ పద్ధతి ద్వారా వ్యాపారులకు పల్ప్ యూనిట్లకు సరుకు అందజేయబడుతుందని తెలిపారు.మామిడి రైతులకు నష్టం వాటిల్లకుండా చివరి కే జి వరకు మామిడి కొనుగోలు చేయబడుతుందని తెలిపారు.జిల్లాలో పండే మామిడికి చిట్టచివరి కాయ అమ్ముడుపోయే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రభుత్వం అందించే 4 రూపాయలుమద్దతు ధర సబ్సిడీ రూపంలో రైతు వ్యక్తిగత బ్యాంక్ ఖాతాకు జమ చేయడం జరుగుతుందనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ తోతాపురి మామిడిని చివరి కేజీ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు. రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన చెంది పక్వానికి రాక మునుపే మామిడి కాయలను గుజ్జు పరిశ్రమలకు తరలించవద్దని సూచించారు. మండలాల్లో గ్రామ సభల ద్వారా మామిడి అమ్మకం పై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు ట్రేడర్స్ పైన ఆధార పడవద్దని, చిన్న సన్నకారు మామిడికాయ రైతులు పక్వానికి వచ్చిన మామిడికాయలని కంపెనీలకు తరలించాలని రైతులకు పిలుపునిచ్చారు. క్రిష్ణగిరికి జిల్లా అధికారుల కమిటీతో ఒక బృందం పంపడం జరిగిందని అక్కడ కొనుగోలు ఎలా జరుగుతున్నాయి వాటిని ఎలా అమలు చేస్తున్నారు రైతులకు ఎలాంటి రుసుము అందజేస్తున్నారు తెలుసుకోవడానికి బృందం పంపడం జరిగిందని రెండు రోజుల్లో బృందం నివేదికలు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తోటాపురి రైతులు ఫ్యాక్టరీలకు అమ్మిన, వర్తకులకు మామిడికాయల అమ్మిన, భూమి పైన ఉన్న మామిడి పంటని వర్తకులు అమ్మిన వారికి ప్రభుత్వం తరఫున కిలోకి నాలుగు రూపాయలు సబ్సిడీ అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు మామిడి రైతులకు సలహాలు, సూచనల కొరకు ప్రాసెసింగ్ యూనిట్ల వద్ద షిఫ్ట్ ల వారీగా ప్రభుత్వ ఉద్యోగులను నియమించడం జరిగిందన్నారు. మన జిల్లాలో మామిడి పండించే రైతులు ఎటువంటి ఇబ్బంది పడకూడదని, ముఖ్య మంత్రి నిర్ణయం మేరకు ప్రతి రైతుకు కేజీ కి రూ.4 చొప్పున వారికి మద్దతు ధర ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. చిత్తూరు జిల్లాకు చెందిన వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉద్యోగులను, తాహసిల్దార్లను పెట్టి ఎక్కడెక్కడ ఎంత మామిడి వస్తుంది, ఏ వ్యాపారి కొంటున్నారు, ఎటువైపు వెళ్తుంది, ఏ రైతు నుండి కొన్నారు తదితర వివరాలు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులకు మనదగ్గర పండేటటువంటి మామిడి కాయలకు చిట్టచివరి దాకా జూన్ మొదటి వారం నుండి జూలై, ఆగస్టు నెల చివరి కాయ వరకు ఎంత పంట వస్తుందో దానంతటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.

ప్రభుత్వం వారు అందించే 4 రూపాయల మద్దతు ధర ఆగిపోతుందనే అపోహ వలన ఎక్కువ మంది రైతులు పంటని కోత చేసి త్వరగా మార్కెట్ లోకి తీసుకొస్తున్నారని, పల్ప్ యూనిట్ యొక్క స్టోరేజ్ సామర్థ్యం, ప్రాసెసింగ్ సామర్థ్యానికి మించి మనము తీసుకెళ్తే అక్కడ వెయిటింగ్ టైమ్ పెరుగుతుందన్నారు. దానిని నివారించడానికి మామిడి రైతులందరూ నెమ్మదిగా పక్వానికి వచ్చినటువంటి కాయలను మాత్రమే తీసుకురావాలని, ఆగస్టు మొదటి వారం వరకు చివరి కాయవరకు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా ఏ ఏ రైతు పంట ఎప్పుడు కోతకు వస్తుందో నిర్ణయించి వాటిని వ్యాపారులతో అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇప్పటివరకు వివిధ ఫ్యాక్టరీలలో 60 వేల మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నాయన్నారు . జిల్లాలోని అన్ని ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఫ్యాక్టరీలు రాంపులు వద్ద ధరలు పట్టిక తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. మన మామిడి పంటను ఇతర రాష్ట్రాలు పంపడానికి కూడా చర్యలు చేపట్టడం జరుగుతుందని, గుజరాత్ బలగామ మార్కెట్ ప్రదేశాలలో తరలించడానికి ప్రభుత్వం అనుమతి తీసుకుని ఎగుమతి చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, మార్కెటింగ్ ఏడి పరమేశ్వరం, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి , మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, మండలంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైనాన్స్ సంస్థ సిబ్బంది వేధింపులు..

# 108 ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

**వ్యాపార సమయంలో దుకాణం ఎదుట దుర్భాషలాడుతూ తన కుటుంబంనీ అవమానించడంతో 108 ఉద్యోగి బుధవారం సాయంత్రం ఆత్మహత్యాయత్నం**

**ప్రమాదాల,అత్యవసర సమయాల్లో క్షతగాత్రులలో మనోధైర్యం నింపుతూ ప్రథమ చికిత్స అందిస్తూ క్షతగాత్రుల పట్ల ప్రాణదాతలుగా నిలుస్తున్న వారికి సైతం ప్రైవేట్ ఫైనాన్సు సంస్థల ద్వారా తప్పని ఆత్మహత్యాయత్నాలు**

**గుండె నిండా మనోధైర్యాన్ని నింపుకుంటూవుండే 108 ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడే దయనీస్థితికి దిగజార్చిన ప్రైవేట్ ఫైనాన్సు సంస్థ శ్రీరామ్ చిట్స్ & ఫైనాన్స్ డి.ఎం.జై కృష్ణ.**





స్వర్ణసాగరం,సూళ్లూరుపేట జూన్ :

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన,సామాన్య ప్రజలను వేధింపులకు గురిచేస్తున్న ఫైనాన్సు సంస్థలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించిది.గత నెల నుంచే ఫైనాన్స్ సంస్థలకు కఠినమైన ఆంక్షలును విధిస్తూ హెచ్చరికలు జారీ చేసిన ఆర్బిఐ.ఈ సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ గతంలో ఓ ప్రకటనలు మాట్లాడుతూ సామాన్య ప్రజలపై దురుసు ప్రవర్తన,అసభ్య పదజాలం,అసాంఘిక శక్తుల చే దౌర్జన్యాలకు పాల్పడిన,అవమానపరిచిన, సామాన్య ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన సదరు ఫైనాన్స్ సంస్థలపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టడంతో పాటు తమ అనుమతులను రద్దు చేయబోతామని స్పష్టతను ఇచ్చిన ఆర్బీఐ నిబంధనలు తుంగలో తొక్కుతూ శ్రీరామ్ చిట్స్ ఫైనాన్స్ సంస్థ డివిజనల్ మేనేజర్లు నుండి రికవరీ ఏజెంట్లు వరకు బకాయిలు చెల్లించని పేద మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయరాదని తెలిపారు. ఇబ్బందులకు గురి చేసిన ఎడల తమపై చట్టపరమైన చర్యలు ప్రభుత్వం చేపడుతుందని తెలిపినప్పటికీ తీరు మార్చుకొని ఫైనాన్స్ సంస్థలు.తమకు లోన్లు వద్దు అంటూ మొరపెట్టుకున్న తమను కాళ్ళ వేళ్ళ పట్టుకుని బతిమిలాడుతూ శ్రీరామ్ చిట్స్ ఫైనాన్స్ సంస్థలో బకాయి దారులుగా జత చేసుకుని బకాయిలు చెల్లించడం ఆలస్యమైతే వేధింపులకు గురి చేస్తూ బకాయిని చెల్లిస్తేనే వ్యాపారం చేయనిస్తాం అంటూ అవమానాలకు దిగిన శ్రీరామ్ చిట్స్ ఫైనాన్స్ సంస్థ సిబ్బంది. వివరాలు ఇలావున్నాయి పాముజల లక్ష్మి అనే మహిళ పొట్టకూటికోసం చిన్నపాటి టిఫిన్ సెంటర్ నడుపుతు బతుకు జీవనాధారం సాగిస్తుంది సదరు దుకాణంపై శ్రీరామ్ చిట్స్ సంస్థలు సిబ్బంది బొలోద్వేతంతో లోన్ స్వీకరించారు,సదరు బకాయిలు చెల్లించడంలో గత ఆరు నెలలుగా తమ ఆరోగ్య సమస్యల విద్య బకాయిలు చెల్లించలేక ఆలస్యం కావడంతో సదరు ఫైనాన్స్ సంస్థ డి.ఎం.జయకృష్ణకు విన్నవించుకున్నారు,అతడు నిరాకరించడంతో తన భర్త పాముజల శ్రీనివాసులుకు విషయం తెలియపరిచారు.శ్రీరామ్ చిట్స్ లో తీసుకున్న లోన్ బకాయికు సంబంధించి క్రమం తప్పకుండా వాయిదాల పద్ధతిలో చెల్లిస్తూ వచ్చారు ఈ నేపథ్యంలో తమ కుటుంబంలోని అనారోగ్యాల పరిస్థితి రిత్యా తమ కుటుంబ పోషణ స్థితి దైనింగా మారడంతో బకాయిలు చెల్లించడంలో ఆలస్యం జరిగిందని సదరు శ్రీరామ్ చిట్స్ ఫైనాన్షియర్ డి.ఎం.జై కృష్ణకు ప్రాధేయపడ్డారు పుముజల లక్ష్మి.సదరు ఫైనాన్స్ సంస్థ సిబ్బంది నిరాకరిస్తూ తమ పక్క వ్యాపారస్తుల సైతం సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారి ఎదుట అవహేళనగా అవమానపరుస్తూ మాట్లాడటాన్ని సదరు మహిళ తన భర్త పాముజల శ్రీనివాసులను అసలు నువ్వు ఎవరని సంబోధిస్తూ సదరు మహిళ పట్ల అసభ్యం పదజాలంతో దూషిస్తూ సదరు టిఫిన్ సెంటర్ వద్ద వ్యాపారస్తుల ఎదుట హడావుడిని హడావుడిని సృష్టించి మనోభావాలను దెబ్బ తీయడం అవమానపరచడం సమన్యాసం కాదు అంటూ హెచ్చరించినప్పటికీ సదరు ఫైనాన్స్ సంస్థ సిబ్బంది డి.ఎం.జై కృష్ణ మీరు చనిపోయిన మాకు అభ్యంతరం లేదు మా బకాయిలు చెల్లించు అంటూ వ్యాపారస్తుల ఎదుట అవమానపరచడంతో చేసేదేమీ లేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన పాముజల శ్రీనివాసులు.శ్రీరామ్ చిట్స్ ఫైనాన్స్ సంస్థ వేధింపులు తాళలేక ఇలాంటివి సంఘటనలు వెలుగులోకి రాని ఎన్నో ఘటనలతో కుటుంబాలలో అలజడిని సృష్టించి ప్రాణాలు కోల్పోయిన ఎందరో.ఇంతటికి దిగజారుతూ ప్రజల ప్రాణాలను సైతం ఫైనాన్స్ సంస్థల నిర్వాకానికి బలవుతున్న ఫైనాన్స్ సంస్థలపై ప్రభుత్వం మరియు ఆర్బిఐ చట్టపరమైన చర్యలు చేపట్టడంలో విఫలం చెందుతుందని స్థానికులు ఆగ్రహిస్తున్నారు.ఫైనాన్స్ సంస్థల్లో ఇలాంటి చెడ జలగల కారణంగా అమాయక ప్రజల ప్రాణాలు బలవుతున్నాయని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిద్రమత్తు వీడి శ్రీరామ్ చిట్స్ అండ్ ఫైనాన్స్ లాంటి దిగజారుడు సంస్థలు వేధింపులకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుకుంటూ ఇలా వేధింపులకు గురిచేసే సంస్థలను మరియు సిబ్బందిను గుర్తించి సదరు సంస్థ గుర్తింపులను రద్దుచేసి వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు.





## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం:

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి గురువారం రూ.24,62,489 ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ చేశారు. ఈ నిధి పేదలకు ఓ వరమని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. అనారోగ్య కారణాలతో ఆర్థికంగా దెబ్బతిన్న వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు జి. విజయకుమార్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు అక్షింతల కృష్ణయాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు, రేణిగుంట మండల పట్టణ అధ్యక్షులు చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షులు రెడ్డిభాషా, ఏర్పేడు మండల అధ్యక్షులు నాగరాజునాయుడు పాల్గొన్నారు.

## పిగ్మెంటేషన్ తగ్గిద్దామిలా



చాలా మంది మహిళలను ఇబ్బంది పెట్టే సమస్య పిగ్మెంటేషన్ (మంగు మచ్చలు). ఈ మచ్చలను ఇంట్లోనే ఎలా తగ్గించుకోవచ్చో తెలుసుకుందాం..

చాలా మంది మహిళలను ఇబ్బంది పెట్టే సమస్య పిగ్మెంటేషన్ (మంగు మచ్చలు). ఈ మచ్చలను ఇంట్లోనే ఎలా తగ్గించుకోవచ్చో తెలుసుకుందాం..

ఒక టేబుల్ స్పూన్ తేనెలో ఒక టేబుల్ స్పూన్ కలబంద గుజ్జును కలిపి మచ్చల మీద రాసి అరగంట సేపు తరువాత కలిగేయాలి.

పుదీనా ఆకులను రుబ్బి ఆ పేస్టును మచ్చల మీద రాయాలి. పావుగంట తరువాత కడిగేయాలి.రెండు టేబుల్ స్పూన్ల ఓట్ మీల్, టేబుల్ స్పూన్ పెరుగు, కొంచెం టమాటా రసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మంగు మచ్చలపై రాసి ఇరవై నిమిషాల తరువాత కడిగేయాలి.నారింజ తొక్కను ఎండబెట్టి పొడి చేసుకుని అందులో కొన్ని పాలు పోసి పేస్ట్‌లా చేసుకోవాలి. దీనిని మచ్చలపై రాయాలి. ఆరిన తరువాత చల్లటి నీళ్లతో కడిగేసుకోవాలి.

బంగాళదుంపల రసాన్ని మచ్చల మీద రాసి అరగంట తరువాత కడిగేసుకోవాలి.

పసుపులో పాలు పోసి పేస్ట్‌లా కలుపుకోవాలి. దీనిని మచ్చల మీద రాసి 20 నిమిషాల తరువాత కడిగేసుకోవాలి.వాడిన గ్రీన్ టీ బ్యాగులతో మచ్చల మీద రుద్దాలి. రోజుకు రెండుసార్లు ఇలా చేస్తే మచ్చలు తగ్గుతాయి.యాపిల్ సైడర్ వెనిగర్, నీళ్లు సమపాళ్లలోతీసుకుని కలిపి ఆ మిశ్రమాన్ని దూదితో మచ్చల మీద అద్దాలి. 5 నిమిషాల తరువాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. రోజూ రెండుసార్లు ఇలా చేయాలి.

రాత్రి పడుకునే ముందు కలబంద గుజ్జును రాసుకుని, ఉదయాన్నే గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. రోజూ ఇలా చేయడం వలన మంచి ఫలితం ఉంటుంది.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక





## బికినీ సూట్‌లో గ్లామర్‌తో మతిపోగొడుతున్న ప్రగ్యా జైస్వాల్



## థగ్ లైఫ్ రిలీజ్ చేయాల్సిందే.. కర్నాటకకు సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ: కమల్‌హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయాల్సిందే అని, అది ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్‌ను రిలీజ్ చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే అని కోర్టు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటామని బెదిరిస్తున్న వారిని నియంత్రించాలని, దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సుప్రీంకోర్టు తెలిపింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తమిళం నుంచే కన్నడ భాష పుట్టినట్లు ఫిల్మ్ స్టార్ కమల్‌హాసన్ ఇటీవల వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది. దీంతో అతను నటించిన థగ్‌లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయకుండా అడ్డుకున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కమల్‌హాసన్ కోర్టును ఆశ్రయించారు. సుప్రీం చివాట్లతో దిగివచ్చిన కర్నాటక ప్రభుత్వం నిరసనకారులపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటున్నవారికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సుప్రీం తీర్పుతో సంతృప్తి చెందానని, కేసును మూసివేస్తున్నట్లు కమల్ తెలిపారు. కేసు వాదనల సమయంలో కర్నాటక సర్కారు ఇచ్చిన హామీలను ధర్మాసనం ఆలకించింది. ఒకవేళ ఎవరైనా సినిమాను అడ్డుకుంటే వారిపై కర్నాటక సర్కారు తీవ్ర చర్యలు తీసుకుంటుందని సుప్రీం తెలిపింది. ఒకవేళ థగ్‌లైఫ్ సినిమా రిలీజైతే .. థియేటర్లకు రక్షణ కల్పించనున్నట్లు కర్నాటక ప్రభుత్వం కోర్టు చెప్పింది. జూన్ 5వ తేదీన థగ్‌లైఫ్ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది. కానీ వివాదం వల్ల కర్నాటకలో ఆ ఫిల్మ్‌ను బ్యాన్ చేశారు.

## యంగ్ హీరో తేజ సజ్జా అరుదైన ఘనత

యంగ్ హీరో తేజ సజ్జా తన సినీ ప్రస్థానంలో అరుదైన ఘనతను సాధించారు. బాల నటుడిగా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన తేజ.. చూడాలని వుంది, రాజకుమారుడు, కలిసుందాం రా, ఇంద్ర వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో తన నటనతో గుర్తింపు పొందారు. 2005లో వచ్చిన బోన్సాయ్ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకుని తన టాలెంట్‌ను నిరూపించుకున్నారు. ఇప్పుడు హీరోగా కూడా అదే స్థాయిలో విశేష గుర్తింపు పొందుతున్నారు. హనుమాన్ చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో అభిమానాన్ని సంపాదించిన తేజ సజ్జా, మరో ప్రతిష్టాత్మక అవార్డు తన ఖాతాలో వేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 నుండి 2024 మధ్య విడుదలైన సినిమాలకు గద్దర్ సినీ పురస్కారాలను ప్రదానం చేసింది. అందులో భాగంగా, 2023కి గాను ఉత్తమ ద్వితీయ చిత్రం (బెస్ట్ సెకండ్ ఫిల్మ్) విభాగంలో తేజసజ్జా హనుమాన్ చిత్రం అవార్డును గెలుచుకుంది. బాల నటుడిగా నంది అవార్డు, హీరోగా గద్దర్ పురస్కారం అందుకొని అరుదైన రికార్డు సాధించిన నటుడిగా నిలిచారు. ప్రస్తుతం తేజ మరో సూపర్ హీరో మూవీ మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అద్భుత స్పందన లభిస్తోంది. హనుమాన్ తరువాత తేజ నుంచి వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## ఆంధ్రప్రదేశ్‌లో 'కుబేర' టికెట్ ధరల పెంపు




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సినిమా టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.75 (జీఎస్టీ అదనం) వరకు టికెట్ ధరలు పెంచుకోవచ్చు. పెరిగిన ధరలను బట్టి చూసుకుంటే.. మల్టిప్లెక్స్‌లలో అయితే రూ. 270, సింగిల్ స్క్రీన్స్‌లలో రూ. 240 వరకు టికెట్ ధర ఉండబోతుంది. ఈ పెరిగిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల పాటు అమలులో ఉంటాయి. దాదాపు 3 గంటల రన్‌టైంతో వస్తున్న ఈ చిత్రంపై తెలుగుతో పాటు తమిళంలో భారీ అంచనాలు ఉన్నాయి.



## అప్పట్లో తెలుగులో ఓ మూవీ.. ఇప్పుడు రీఎంట్రీ ఇస్తానంటున్న బ్యూటీ

ఒకప్పుడు సౌత్ సినిమాలంటే చిన్నచూపు ఉండేది కానీ ఇప్పుడు దక్షిణాది చిత్రాలు దేశాన్నే ఏలుతున్నాయి. ఖండాలు దాటి ప్రపంచ సినిమాను తమవైపు తిప్పుకునేలా చేస్తున్నాయి. అందుకే సౌత్ సినిమాలు చేయడానికి హీరోయిన్లు కూడా నూతన ఉత్సాహం చూపిస్తున్నారు. హిందీ బిగ్‌బాస్ 18 ఫేమ్, హీరోయిన్ యామిని మల్హోత్రా కూడా దక్షిణాదిన రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. దంత వైద్యురాలు అయిన యామిని తెలుగులో చుట్టాలబ్బాయి సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. తాజాగా బాలీవుడ్ బబుల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో యామిని మాట్లాడుతూ.. నేడు సౌత్‌లో చెప్తున్న కథలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అక్కడి కథలు, స్క్రీన్‌ప్లే, విజన్ కూడా అన్నీ కూడా ప్రత్యేకంగా ఉంటాయి. బలమైన పాత్రలే ఎక్కువగా కనిపిస్తాయి. కాబట్టి సౌత్‌లోకి మరోసారి ప్రవేశించడానికి ఇదే సరైన సమయం అని నాకనిపిస్తోంది. తెలుగులో, పంజాబీలో చేసిన సినిమాలు రెండూ ఒకేరోజు విడుదలైనప్పుడు చాలా ఎగ్జయిట్ అయ్యాను. అయితే అప్పుడు పంజాబీ సినిమాపైనే ఎక్కువ మొగ్గు చూపాను. ఎందుకంటే ఆ భాష నాకు కంఫర్టబుల్‌గా అనిపించేది. తెలిసినవాళ్లు కూడా ఉండటంతో ఇక్కడ ఎదగడం ఈజీ అనుకున్నాను. భాష అడ్డంకి అనుకున్నాను. కానీ అది నిజం కాదని అనుభవంతో తెలుసుకున్నాను అని యామిని చెప్పుకొచ్చింది. ఈ బ్యూటీ 'చిల్ మార్ నా బ్రో' మూవీతో ఇటీవలే బాలీవుడ్‌లో అడుగుపెట్టింది.